


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 07-06-2020 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 234 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### 2 మిలియన్ల కరోనా

# వ్యాక్సిన్లు రెడీ

- భద్రతా పరిశోధనలు పూర్తి అయితే సిద్ధం
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్: అమెరికా ఇప్పటికే రెండు మిలియన్ డోసుల కరోనా వైరస్ వ్యాక్సిన్లను ఉత్పత్తి చేసినట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అన్ని రకాల పరీక్షలు పూర్తయితే.. వీటి సరఫరాకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన వెల్లడించారు.

తనిన్న వ్యాక్సిన్ అభివృద్ధికి సంబంధించిన సమావేశం జరిగింది. ఆ విషయంలో అద్భుత మైన పురోగతి సాధిస్తున్నాం . ఫలితాలు ఆశా జన కంగా ఉన్నాయి. రక్షణపరమైన తనిఖీలు పూర్తయితే, వాటి సరఫరాకు సిద్ధంగా ఉన్నాం' అని వైట్ హౌస్లో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ వెల్లడించారు. అలాగే చికిత్సా విధానంలో కూడా మంచి పనితీరును కనబర్చుతున్నామని తెలిపారు. ఇటీవల ఇదే విషయంపై వైట్ హౌస్ హెల్త్ అడ్వైజర్ ఆంథోని ఫౌచి మాట్లాడుతూ.. 2021 ప్రారంభానికి కొన్ని మిలి యన్ డోసుల వ్యాక్సిన్లు అమెరికా వద్ద ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. కాగా, వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉన్న ఐదు కంపెనీలను ట్రంప్ ప్రభుత్వం ఎంపిక చేసిందని న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది.

ఇదిలా ఉండగా.. అధికారులు వైరస్ గురించి పూర్తిగా అర్థం చేసుకున్నారని ట్రంప్ చెప్పుకొచ్చారు. కానీ, మరోవైపు శాస్త్రవేత్తలు మాత్రం వైరస్ కు

తరువాయి 2లో..

## ఏపీలో 3588కి చేరిన కరోనా కేసులు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో శనివారం కొత్తగా 161 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా కేసుల సంఖ్య 3588కి చేరింది.

ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ శనివారం హెల్త్ బులిటెన్ విడుదల చేసింది. గడిచిన 24 గంటల్లో(శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి శనివారం ఉదయం 9 గంటల వరకు) 12,771 పరీక్షలు నిర్వహించగా 161 మందికి కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కరోనా నుంచి ఇవాళ కొత్తగా 29 మంది కోలుకుని డిశ్చార్జి అయ్యారు. దీంతో మొత్తం డిశ్చార్జి అయిన వారి సంఖ్య 2,323కు చేరింది. కరోనా వైరస్‌తో ఇప్పటివరకు రాష్ట్రంలో 73 మంది మరణించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1192 కరోనా యాక్టివ్ కేసులు ఉన్నాయి.

## వేద్ మార్ వాహ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ప్రధానమంత్రి



న్యూఢిల్లీ : మణిపూర్, మిజోరమ్ మరియు ఝార్ఖండ్‌ల పూర్వ గవర్నరు, ఇంకా ఢిల్లీ పూర్వ పోలీస్ కమిషనర్ వేద్ మార్ వాహ్ కన్నుమూత పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వేద్ మార్ వాహ్‌ని ప్రజాజీవనానికి ఆయన అందించిన గొప్ప తోడ్పాటులకు గాను స్మరించు కోవడం జరుగుతుంది. ఆయనలోని అచంచల సాహసం ఒక ఐపిఎస్ అధికారిగా ఆయన యొక్క ఉద్యోగ జీవనంలో ఎల్లప్పటికీ ప్రస్ఫుటమై నిలిచింది. ఆయన చక్కటి ఆదరానికి నోచుకొన్న మేధావి కూడాను. ఆయన మరణంతో నేను ఖిన్నుడిని అయ్యాను. ఆయన కుటుంబానికి మరియు ప్రశంసకులకు ఇదే నా సంతాపం. 'ఓమ్ శాంతి' అని ఒక సందేశం లో ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

# ఎల్జీ ఘటనపై హైపవర్ కమిటీ సమావేశం



విశాఖపట్నం : విశాఖలో ఎల్జీ పాలిమర్స్ పరిశ్రమలో గ్యాస్ లీకైన ఘటనపై ఏర్పాటు చేసిన హైపవర్ కమిటీ శనివారం సమావేశమైంది. అటవీ పర్యావరణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్, విశాఖ జిల్లా కలెక్టర్ వినయ్ చంద్, విశాఖ నగర పోలీసు కమిషనర్ ఆర్కే మీనాలు సమావేశంలో పాల్గొన్నారు . గ్యాస్ లీక్ ఘటనపై ఇప్పటికే వివిధ కమిటీలు ఇచ్చిన నివేదికలను హైపవర్ కమిటీ అధ్యయనం చేసింది.

వాటిపై విశాఖలో ఉన్న పర్యావరణ, రసాయన, ఇంధన శాస్త్ర నిపుణులతో అనేక అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు . నేషనల్ గ్రీన్ ట్రైనల్ సభ్యులతో కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైపవర్ కమిటీ చర్చిస్తోంది . మూడు రోజులు పాటు నగరంలో బస చేయనున్న హైపవర్ కమిటీ ప్రతినిధులు రేపు రాజకీయ, పర్యావరణ వేత్తలతో సమావేశమై వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

మరోవైపు గ్యాస్ లీక్ ఘటనపై భారతీయ జనతా యువ మోర్చా నగర కమిటీ ప్రతినిధులు హైపవర్ కమిటీ సభ్యులకు వినతిపత్రం అందజేశారు. ఎల్జీ ఘటన వల్ల బాధితులకు ఎవరికీ నష్టం వాటిల్లకుండా చూడాలని బీజేవైఎం ప్రతినిధులు కమిటీని కోరారు.

## తెరుచుకోనున్న శబరిమల ఆలయం



తిరువనంతపురం: నెలవారీ పూజలు, ఫెస్టివల్ కోసం కేరళలోని ప్రఖ్యాత శబరిమల ఆలయం ఈనెల 14 నుంచి తిరిగి తెరుచుకోనుంది. మలయాళ మిధున మాసంలో ఐదు రోజుల నెలవారీ పూజల కోసం ఆలయాన్ని తెరుస్తున్నారు. జూన్ 19 నుంచి 28 వరకూ శబరిమల ఫెస్టివల్ కోసం వర్చువల్ క్యూ సిస్టం అమలు చేస్తున్నట్టు దేవసోమ్ మంత్రి కడంకంపల్లి సరేంద్రన్ తెలిపారు. గంటలో 200 మందిని పేర్లు రిజిస్టర్ చేసుకునేందుకు అనుమతిస్తామని చెప్పారు. ఆలయంలో రద్దీని నియంత్రించేందుకు వీలుగా 50 మంది భక్తులనే ఆలయం ముందు ఉండేందుకు అనుమతిస్తారు. ఆలయ ఆవరణలోకి ప్రవేశించే ముందు భక్తులకు స్కానింగ్ పంప, సన్నిధానం వద్ద

తరువాయి 2లో..

## అమర్‌నాథ్ యాత్రకు లాటరీ పద్ధతిలో భక్తుల ఎంపిక

### షెడ్యూల్ విడుదల..15 రోజులకు కుదింపు



శ్రీనగర్ : అమర్‌నాథ్ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులకు జమ్ముకాశ్మీర్ ప్రభుత్వం తీపికబురు అందించింది. యాత్రా ప్రణాళికను సిద్ధం చేసిన ప్రభుత్వం కొన్ని నిబంధనల్ని అమలు చేయనుంది. ప్రతీ ఏడాది లక్షలాది మంది తరలివచ్చే పవిత్ర పుణ్యక్షేత్రాల్లో అమర్‌నాథ్ ఒకటి. అయితే ఈ ఏడాది కరోనా కారణంగా యాత్రకు బ్రేక్ పడుతుందేమో అన్న సందేహాల నడుమ భక్తులకు శుభవార్త అందించింది. అమర్‌నాథ్ యాత్ర జులై 21న మొదలుకొని 15 రోజుల్లో తీర్థయాత్ర

తరువాయి 2లో..

## 'భక్తులందరూ ఆరోగ్యసేతు ఖచ్చితంగా వాడాల్సిందే'

### 10వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిబంధనల ప్రకారం భక్తులకు దర్శనం



విజయవాడ : లాక్ డౌన్ సడలింపుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేవాలయాలు తేవరడానికి అనుమతులు ఇచ్చిందని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట్రంలో కంటైన్మెంట్ జోన్లలో ఉన్న దేవాలయాల్లోకి భక్తులను అనుమతించబోమన్నారు. దేవాలయాలకు వచ్చే భక్తులు క్యూ లైన్ ద్వారా కచ్చితంగా 6 అడుగుల భౌతిక దూరం పాటించాలని తెలిపారు. మాస్క్ ఉన్నవారినే దేవలయాల్లోకి అనుమతిస్తామని, ప్రవేశద్వారం వద్దనే లోనికి వచ్చే భక్తులకు థర్మల్ స్కానింగ్, హ్యాండ్ స్యానిటైజర్ అందుబాటులో ఉంచామన్నారు. ఆలయాల ప్రాంగణాలలో ఉమ్మి వేయడం నిషిద్ధమన్నారు. ఈ నెల 8, 9 తేదీల్లో అన్ని దేవాలయాల ఉద్యోగులు, స్థానికులతో ట్రయల్ రన్ నిర్వహిస్తామని, 10 వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిబంధనల ప్రకారం భక్తులకు దర్శనానికి అవకాశం ఇస్తామని వెల్లడించారు. కాగా పరిస్థితుల బట్టి కేశకండనశాల, భక్తులకు అన్నదానం వంటి చర్యలకు సంబంధించి ఆలయ అధికారులే నిర్ణయాలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రస్తుతానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఆలయాల్లోనూ శఠగోపం, తీర్థ ప్రసాదాలు ఉండవన్నారు. భక్తులందరూ కచ్చితంగా ఆరోగ్య సేతు యాప్ ఫోన్ లో కచ్చితంగా ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ దేవాలయం అంతరాలయంలోకి అనుమతి లేదని వెల్లంపల్లి స్పష్టం చేశారు.

### ఉరుములు, మెరుపులతో

## వానలు



విశాఖపట్నం : నైరుతి రుతుపవనాల ఆగమనానికి సంకేతంగా రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తున్నాయి. రాగల 2 రోజుల్లో మధ్య అరేబియా సముద్రం, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్, తూర్పు మధ్య బంగాళాఖాతంలో కొన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతంతోపాటు పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలకూ రానున్నాయని విశాఖ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నైరుతి ప్రభావంతో రానున్న నాలుగు రోజుల పాటు కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల ఉరుములు,

తరువాయి 2లో..

## గంగవరం పోర్టులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ 2020 వేడుకలు




- పర్యావరణ పరిరక్షణకు గంగవరం పోర్టు కట్టుబడి ఉంది
- సిఇఓ సాంబశివరావు

గాజువాక: పర్యావరణ పరిరక్షణకు గంగవరం పోర్టు కట్టుబడివుందని గంగవరం పోర్టు సి.ఈ.ఓ సాంబశివరావు స్పష్టం చేసారు. భారతదేశపు లోతైన, బహుళ ప్రయోజనాల నౌకాశ్రమమం గంగవరం పోర్టు లిమిటెడ్ యాజమాన్యం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం 2020ను ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా చుట్టుప్రక్కల ప్రాంతంలో సుమారు 12,500మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా సంస్థ యాజమాన్యం మాట్లాడుతూ గత సం. జూన్ నుంచి మే,2020 వరకు పోర్టు ప్రాంగణంలో 65వేలకు పైకా మొక్కలను నాటామని, ఇప్పటినుంచి మే 2021 వరకూ సుమారు 75వేల మొక్కలన నాటేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. మీయావాకీ పద్ధతిలో మొక్కలను నాటామని, జీవ వైవిధ్యం నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఇందుకు తమ సంస్థలోనే నర్సరీని నిర్వహిస్తున్నట్లు, పలురకాల పండ్ల మొక్కలు, విభిన్న

తరువాయి 2లో..



# జీవో నెంబర్ 3ని సాధిద్దాం

## ఛైర్మన్ బి.త్రినాధ్




అరకులోయ : మండల రిజర్వేషన్ జీవో నెంబర్ 3సాధన కమిటీ ఆధ్వర్యంలో ముంచంగి పుట్టు లో 9న,జరిగే రాష్ట్ర మన్యం బంద్ పోస్టర్స్ ఆవిష్కరించి అనంతరం గెస్ట్ హౌస్ నుండి డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక భవనం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించబడింది. సామాజిక దూరం పాటిస్తూ,శాంతియుతంగా జరిగిన ఈ కార్యక్రమంలో నిరసిద్దాం నినదిద్దాం జీవో 3 సాధిద్దాం, మన రిజర్వేషన్ కాపాడు కోవాలంటే జీవో 3 ఉండాల్సిందే, ప్రభుత్వం తక్షణమే రివ్యూ పిటీషన్ వేయాలి,తదితర ప్లకార్డుల నినాదాలతో నిరసించారు.అనంతరం శారదా స్కూల్ లో భవిష్యత్ కర్తవ్యాలపై చర్చించారు.

జూన్ 9 నుండి,18వరకు గిరి దీక్షలు,19న ఐటిడిఎ ల ముట్టడి,తదుపరి కార్యక్రమాలు విజయవంతానికి విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు.

ఈ కార్యక్రమం లో సాధన కమిటీ డివిజన్ ఛైర్మన్ బి.త్రినాధ్, వైస్ చైర్మన్ కె.సూర్య నారాయణ, మండల కన్వీనర్ సీసా.గోపి, నాయకులు యం.యం.శ్రీను, పి.నీలకంఠం, ఆర్.పుండరీ, యం.ధర్మారావు ధనుపతి, యస్.మాలయ్య, తోయజాక్షి, జి.రాము, కె.త్రినాధ్, లైకోన్,జగన్, సీతారామ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లాక్ డౌన్‌లో మీడియా బాధ్యతతో పనిచేసింది

శ్రీకాకుళం : కోవిడ్ 19 లాక్ డౌన్ సమయంలో మీడియా బాధ్యతగా వ్యవహరించిందని జిల్లా కలెక్టర్ జె నివాస్ అన్నారు. స్పందన కేబుల్ నెట్ వర్క్ ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్ లకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

ఈ కార్యక్రమమంలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ జె నివాస్ చేతుల మీదుగా అందించారు. కరోనా లాక్ డౌన్ సమయంలో రెవిన్యూ, పోలీసు, వైద్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బందితోపాటు మీడియా బాధ్యతాయుతంగా పనిచేసిందన్నారు. సమాజానికి మంచి కథనాలు అందిస్తూ, మంచి అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పందన మేనేజింగ్ డైరక్టర్ దుప్పల వెంకట రావు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పెండింగ్ హౌసింగ్ బిల్లులు మంజూరు చేయాలి : గంటా నూకరాజు

భీమునిపట్నం : వైసీపీ ప్రభుత్వం ఏర్పాటయి సంవత్సర కాలం గడుస్తున్నా పేదల హౌసింగ్ బిల్లులు మంజూరు చేయడం లో నిర్లక్ష్యం వహిస్తుందని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేసారు గత ప్రభుత్వం హయాంలో యుద్ధప్రాతిపదికన హౌసింగ్ నిర్మాణం జరిగిందని, పెండింగ్ బిల్లులు లేకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారుల ఖాతాలోకి చెల్లింపులు జరిగాయని, భీమిలి డివిజన్ టీడీపి అద్యక్షుడు గంటానూకరాజు అన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన దగ్గర నుండి నేటివరకు ఒక్క కొత్త ఇల్లు మంజూరు చేయకపోగా పెండింగ్ ఉన్న హౌసింగ్ బిల్లులు చెల్లించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇళ్ళు పూర్తి కాకపోవడం, ఇంటికి అద్దెలు కట్టలేక పేద లబ్ధిదారులు చాలావరకు ఇబ్బందులు పడితున్నారని, ఇల్లు పూర్తయితే అద్దె భారం కొంతవరకు ఉపశమనం కలుగుతుందని. కరోనా కారణంగా గత మూడు నెలల నుండి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, హౌసింగ్ లబ్ధిదారులకు కరోనా కోలుకోలేని దెబ్బ తీసిందని గంటా నూకరాజు చెప్పారు అందువలన ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న హౌసింగ్ బిల్లులను చెల్లించి పేదలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తున్నానని గంటా నూకరాజు తెలిపారు.

# స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరిరాజు సేవలు మరువలేనివి

## -ఎమ్మెల్యే గణబాబు




ములగాడ : రాష్ట్ర తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరిరాజు తెదేపా బలోపేతానికి చేసిన సేవలు మరువలేనివని విశాఖ పశ్చిమ నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు పేర్కొన్నారు. శనివారం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం లిఖిత సినిమా హాల్ వద్ద శ్రీహరిరాజు 49వ జయంతి వేడుకలను తేదేపా శ్రేణులు, అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీహరిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ శ్రీహరిరాజు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, నాయకులకు అండగా ఉంటూ స్థానిక ప్రజానీకానికి సేవలు అందించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారన్నారు.

ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్పోరేటర్ అభ్యర్థులు జోజిబాబు, గల్లాచిన్నా, సర్వసిద్ధి శ్రీలక్ష్మి, నాయకులు పాలమేర శ్రీనివాసరావు, రఘురాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని భార్యాభర్తలకు గాయాలు

భీమునిపట్నం : ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో భార్యభర్తలు గాయపడ్డారు. భీమిలి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం తగరపువలస, భీమిలి రోడ్డు లో ఉన్న రాయిపాలెం వద్ద శుక్రవారం సాయంత్రం చిప్పాడ దివీస్ లో పనిచేస్తున్న రుంజా రిలయన్స్ రాంబాబు తన భార్య సుమలతతో కలిసి తగరపువలస నుంచి బ్యాంక్ కాలనీలో ఉన్న తమ ఇంటికి బైక్ పై వస్తుండగా రాయిపాలెం వద్ద భీమిలి నుంచి బైక్ పై ఎదురుగా వస్తున్న ముక్కి నరేంద్ర బలంగా ఢీకొనడంతో భార్యా భర్తల ఇద్దరికి తీవ్రంగా గాయాలవ్వగా,రవీంద్ర స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను108 లో కె.జి.హెచ్ కు తరలించారు. భీమిలి సి.ఐ శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశంలో గత 8 ఏళ్లలో పులుల మృతిపై వివరణ

న్యూఢిల్లీ : దేశంలో పులుల మరణాలను సంచలనాత్మకం చేయటానికి కొన్ని మీడియా సంస్థలు ప్రయత్నించినట్టు వెలుగులోకి వచ్చింది. పులుల సంరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న చర్యల మీద దుష్ప్రచారం చేస్తూ, వాస్తవదూరాలతో తప్పుదారి పట్టిస్తూ ఈ విషయాన్ని సంచలనాత్మకం చేసి అందిస్తున్నాయి. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖకు చెందిన చట్టబద్ధమైన సంస్థ జాతీయ పులుల సంరక్షణా సంస్థ (ఎన్ టిసిఎ) ఈ విషయాలు చెప్పదలచుకుంది:

జాతీయ పులుల సంరక్షణా సంస్థ ద్వారా భారత ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా పులులు కనుమరుగయ్యే దశనుంచి గణనీయంగా సంరక్షణ జరుగుతోంది. 2006,2010,2014, 2018 లలో ప్రతి నాలుగేళ్ళకొకసారి జరిగే అఖిల భారత పులుల లెక్కింపు అంచనా ఇందుకు సాక్ష్యం. ఏటా పులుల సంఖ్య ఆరోగ్యకరమైన రీతిలో 6% చొప్పున పెరుగుతున్నట్టు ఈ ఫలితాలు చూపుతున్నాయి. సహజ మరణాలు కూడా తీసివేసిన తరువాత లెక్కలివి. వాటి నివాసయోగ్యమైన స్థలాన్ని కూడా తగినంతగా అందుబాటులో ఉంచుతున్నారు. 2012 - 2019 మధ్య కాలాన్ని గమనిస్తే దేశంలో పులుల సగటు మరణాల సంఖ్య 94 గా నమోదైంది. ఏటా కొత్తవాటితో పోల్చుకుంటే ఇది తగిన ఎదుగుదలకు చిహ్నమే. పైగా, జాతీయ పులుల సంరక్షణా సంస్థ ప్రాజెక్ట్ టైగర్ కింద అనేక పథకాలను వర్తింపజేస్తూ వస్తోంది. పులుల వేటను గణనీయంగా నియంత్రిస్తూ ఉంది.

జాతీయ పులుల సంరక్షణా సంస్థ పారదర్శకతలో అత్యంత ఉన్నత ప్రమాణాలు పాటిస్తూ పులుల మరణాల గణాంకాలను వెబ్ సైట్ ద్వారా పౌరులకు అందుబాటులో ఉంచుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా www.tigernet.nic.in అనే పోర్టల్ ను కూడా నిర్వహిస్తోంది. దీని ఆధారంగా ప్రజలే ఒక నిర్ణయానికి వచ్చే వీలుంది. ఎనిమిదేళ్ళ కాలపు సమాచారాన్ని అందుబాటులో ఉంచటం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్న సమయంలో తప్పుదారి పట్టించే వార్తలు వెలువరించి ప్రజలను అనుమానాలకు గురిచేయటం తగదు. పూర్తి సంఖ్య అందుబాటులో లేనంతమాత్రాన వాటిని వేటాడి చంపినట్టు నిర్ధారణకు రావటం కూడా మంచిది కాదు. ప్రామాణిక నిర్వహణా విధానాల ద్వారా పులి చావుకు కారణాలు కనుక్కునే పద్ధతి పాటించటం కూడా జాతీయ పులుల సంరక్షణా సంస్థ విధి విధానాలలో ఒకటి. అసహజమైన పద్ధతులలో చనిపోయినప్పుడు శవ పరీక్షలు, ఫోరెన్సిక్ నివేదికలు తెప్పించుకోవటం, ఫొటోలు, అక్కడి పరిస్థితుల ఆధారంగా నిర్ధారించటం లాంటి శాస్త్రీయ పద్ధతులు పాటించటం పరిపాటి. అలా ఈ డాక్యుమెంట్లు అన్నీ వివరంగా విశ్లేషించిన తరువాతనే పులి చావుకు కారణాన్ని నిర్ధారిస్తారు. ఈ వార్తల కోసం జాతీయ పులుల సంరక్షణా సంస్థ వెబ్ సైట్ లోని సమాచారాన్ని, ఆర్ టి ఐ సమాధానాలను వాడుకోవటం హర్షించదగ్గ విషయం. అయితే, వాటిని అందించిన తీరుమాత్రం కలవరం కలిగిస్తోంది. పులి మరణం విషయంలో వ్యవహరించే తీరును, మొత్తం ప్రక్రియను లెక్కలోకి తీసుకోకపోవటం కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం వారి ప్రాజెక్ట్ టైగర్ కింద తీసుకుంటున్న ఆర్థిక పరమైన, సాంకేతిక పరమైన చర్యల ఫలితంగా సహజ పద్ధతులలో పులులు పెరగటం చూస్తున్నాం. ఈ నేపథ్యంలో మీడియా ఈ వాస్తవా లన్నిటినీ దేశ ప్రజలకు తెలియజేస్తుందని ఆశిస్తున్నాం. సంచల నాత్మకం చేయాల్సిన అవసరమేమీ లేని విషయంలో ప్రజలు తాము కంగారుపడనక్కరలేదని తెలుసుకోవటమే లక్ష్యం కావాలని కోరుకుంటున్నాం.

# కరోనా వైరస్ వ్యాప్తిని నిర్మూలించుటలో

## వర్తక సంఘాలు, ప్రార్ధనాలయాల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలి

కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ శుక్రవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరము నందు కాకినాడ నగర వ్యాపారస్తుల సంఘం ప్రతినిధులతో, అన్ని ప్రార్ధనాలయాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసినారు. సదరు సమావేశమును ఉద్దే శించి ప్రస్తుత పరిస్థితులలో కాకినాడ నగర పరిధిలో కరోనా వైరస్ వ్యాప్తిని నిర్మూలించు టలో అన్ని రకాల వర్తక సంఘముల వారు, వ్యాపారస్తులు, ధార్మిక మరియు ప్రార్ధనాలయాల ప్రతినిధులు పూర్తిగా సహకరించాలని కోరినారు. ఈనెల 8వతేదీ నుండి కేంద్ర ప్రభుత్వం వారు విడుదల చేసిన కోవిడ్-19 మార్గదర్శకాల ప్రకారం అన్ని వ్యాపార సంస్థలు, ప్రార్ధనాలయాలు, ఉదయం గంటలు 5 నుండి రాత్రి గంటలు 9 వరకు మాత్రమే తెరిచి ఉంచాలని, ముఖ్యముగా అందరు వ్యాపారులు కొనుగోలుదారులుకు విధిగా శానిటైజర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# తెరుచుకోనున్న శబరిమల ఆలయం

చేస్తారు. ముందుజాగ్రత్త చర్యగా మాస్క్‌లు, శానిటైజర్లు తెచ్చుకోవాలని కూడా దేవస్థానం అధికారులు సూచనలు చేస్తున్నారు.

కాగా, శబరిమలలో భక్తులెవరికీ బస సౌకర్యం ఉండదు. రెండు విడతలుగా ఉదయం 4 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ, మళ్లీ మధ్యాహ్నం 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ ఆలయ వేళలు నిర్దేశించారు. పంప వరకూ మాత్రమే వాహనాలను అనుమతిస్తారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు తప్పని సరిగా ప్రభుత్వ కోవిడ్ జాగ్రత్త పాస్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేయించుకోవాలి. అప్పం, అరవణ కోసం ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర రాష్ట్రాల భక్తులు తమకు కోవిడ్ లేదని తెలియజేసే ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ల్యాబ్ సర్టిఫికేట్‌ను ప్రూఫ్‌గా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

## అమర్‌నాథ్ యాత్రకు లాటరీ పద్దతిలో భక్తుల ఎంపిక

ముగియనుంది. సాధారణంగా అయితే 45 రోజుల వరకు యాత్ర కొనసాగేది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని రోజుల వరకు భక్తులను అనుమతించడం ద్వారా మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రణాళికలో మార్పులు చేసింది. అంతేకాకుండా బాల్తాల్ మార్గంలోనే యాత్రకు అనుమతిస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈసారి కేవలం నాలుగువేల నుంచి ఐదు వేల మంది యాత్రికులకు మాత్రమే అనుతించనున్నట్లు అధికారులు ప్రకటించారు. వీరిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నారు. సాధారణంగా అయితే బాల్తాల్ సహా పహల్గామ్ మార్గాల్లో అమర్‌నాథ్ యాత్ర కొనసాగేది. కానీ కోవిడ్ దృష్ట్యా పహల్గామ్ దారిని మూసివేస్తున్నట్లు వెల్లడించారు. తీర్థయాత్ర సజావుగా సాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారు బసీర్ అహ్మద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా కరోనా పరీక్షలో నెగిటివ్ వచ్చిన వారిని మాత్రమే అనుమతిస్తామని తాజా ప్రకటనలో పేర్కొన్నారు.

సముద్ర మట్టానికి 13,000 అడుగుల ఎత్తులో సహజంగా ఏర్పడిన మంచు-లింగాన్ని దర్శనం చేసుకోవడానికి ఏటా దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తారు. లక్షలసంఖ్యలో ప్రతీ ఏటా జులై చివరివారంలో 45 రోజులపాటు తీర్థయాత్ర కొనసాగుతుంది. అయితే గత ఏడాది ఆర్టికల్ 370 రద్దు నిర్ణయంతో భద్రతా సమస్యల దృష్ట్యా యాత్రను మధ్యలోనే నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈసారి కూడా షెడ్యూల్‌లో కేవలం 15 రోజులకు కుదిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఉరుములు, మెరుపులతో వానలు

మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. ఉత్తర కోస్తాలో నేటి నుంచి 3 రోజుల పాటు అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. గడిచిన 24 గంటల్లో యానాం, అనకాపల్లిలో 4 సెంమీ వర్షపాతం నమోదైంది.

## గంగవరం పోర్టులో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ 2020 వేడుకలు

రకాల మొక్కలు, పూలమొక్కలు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సుమారు 183 కార్మికులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యునైటెడ్ నేషన్స్ లెక్కల ప్రకారం జీవ వైవిధ్యంలో 8మిలియన్ల మొక్కలు, జంతువులు భాగంగా ఉన్నాయని, పర్యావరణ వ్యవస్థ వీటిని కాపాడడంతో పాటుగా జన్యుపరంగా కూడా వైవిధ్యం గోచరిస్తుందని అన్నారు. రాబోయే పది సంవత్సరాలలో ప్రతీ నాలుగు తెలిసిన స్పేసెస్ లో ఒకటి భూ గోళం నుంచి అంతర్ధానమైపోయే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రతి సంవత్సరం మానవుని అవసరాలు తీర్చడానికి భూమి అవసరం ఉంటుందని, మనం జీవన వైవిధ్యాన్ని నాశనం చేస్తే అది మానవ మనగడనే నాశినం చేస్తుందని అన్నారు. ఇటీవల కాలంలో కొవిడ్-19 మహమ్మారి మానవజాతికి ఓ సూచిక పర్యావరణ పరంగా అందించిందన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పోర్టు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని, కాలుష్యం నివారణ, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేసి దేశంలోనే మార్గదర్శకంగా నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు జనార్ధన్‌రావు, బి.బాలకృష్ణ, రామునాయుడు, డాక్టర్ డి.జ్యోతి, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2 మిలియన్ల కరోనా వ్యాక్సిన్లు రెడీ

సంబంధించిన కీలక విషయాలు ఇంకా తెలుసుకోలేదని చెప్పడం గమనార్హం.

జాన్ హాప్ కిన్స్ విశ్వవిద్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం.. అమెరికాలో ఇప్పటి వరకు 18 లక్షల మందికి పైగా కరోనా సోకగా.. 1,08,120 మంది మరణించారు.

# తెలంగాణతో వివాదాలు కోరుకోవట్లేదు

**గోదావరి యాజమాన్య బోర్డు నుంచి సరైన స్పష్టత రావాల్సి ఉంది**

**రాయలసీమకు నీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం**

**2021 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్ట్ చేస్తాం**

**ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ మంత్రి అనిల్ కుమార్**



అమరావతి : పొరుగు రాష్ట్రం తెలంగాణతో తాము ఎలాంటి వివాదాలు, విభేదాలు కోరుకోవట్లేదని ఆంధ్రప్రదేశ్ నీటిపారుదలశాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణకు గోదావరి నీటిపై ఎలాంటి ప్రత్యేక కేటాయింపులు లేవని, దీనిపై గోదావరి యాజమాన్య బోర్డు నుంచి సరైన స్పష్టత రావాల్సి ఉందని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల విషయంలో వివాదం ఏర్పడిన నేపథ్యంలో గోదావరి బోర్డు సమావేశమైన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో మంత్రి అనిల్ శనివారం మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన రాయలసీమకు నీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు.

గోదావరితో పాటు కృష్ణా నదీ జలాల్లో తమకు రావాల్సిన నీటినే తాము వినియోగించు కుంటున్నామని మంత్రి అనిల్ కుమార్ వివరించారు. దానిలో భాగంగానే పోతిరెడ్డిపాడు కాలువల సామర్థ్యం పెంచుతున్నామని తెలిపారు. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్‌ను 2021 డిసెంబర్ కల్లా పూర్తి చేసి తీరుతామని వెల్లడించారు. ఐదేళ్లపాటు పదవిలో ఉండి పోలవరం గురించి కనీసం ఆలోచన చేయని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు దానిపై మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించిన పోలవరాన్ని సీఎం వైఎస్ జగన్ పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితులకు ఒక్క ఇల్లు కూడా కట్టలేని అసమర్ధుడు చంద్రబాబు. వైఎస్ జగన్ పాలనకు మార్కులు వేసే సీన్ చంద్రబాబుకు లేదు. ఏడాది కాలంలోనే దేశంలో 4వ బెస్ట్ సీఎంగా వైఎస్ జగన్ నిలిచారు. చంద్రబాబు ఏనాడైనా టాప్ 5లో నిలిచారా?. లోకేష్ మొదటి షోకే వెనక్కి వెళ్లిపోయే ఫ్లాప్ సినిమా లాంటోడు. బీసీలను 30 ఏళ్లు మోసం చేసిన ఘనుడు చంద్రబాబు. సీఎం జగన్ బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చారు. బీసీలకు ఇన్ని పథకాలు చరిత్రలో ఏ సీఎం ప్రవేశపెట్టలేదు అని అన్నారు.

**53వార్డులో... పంజాబ్ హోటల్ కూడలి వద్ద వైసీపీ వార్డు కార్యాలయాల్లో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం 53వార్డులో 150మంది ఆటో డ్రైవర్లకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనీయమని చెప్పారు.**

**ఈ కార్యక్రమంలో 53వార్డు అభ్యర్థి బర్కత్ అలీ, షేక్, బాబ్జి, రామరావు, నబీ, మారే ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.**





విశాఖ నగరంలో ప్రముఖ దర్శకుడు, నిర్మాత డాక్టర్ డి.రామానాయుడు 84వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. నగరంలోని శ్రీ జ్యోతి థియేటర్ లో వెంకటేష్ బాబు రాంబాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సురేష్ మూవీస్ మేనేజర్ వేణుబాబు, జ్యోతి థియేటర్ మేనేజర్ శంకర్‌రావు క్యాషియర్ రమణ పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు



భీమునిపట్నం : జేష్ట పౌర్ణమి పర్వ దినాన్ని పురస్కరించుకొని భీమిలి కృష్ణా కోలనీ కొండపై కొలువై యున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమి నాడు మూలవిరాట్టు కు జరిపించే అభిషేకాలతో పాటుగా ఏడాది కోసారి వచ్చే జేష్ట పౌర్ణమి రోజున స్వామివారికి విశేష పూజలు జరిపించడం తోపాటు, మూల విరాట్టుకు పంచామృతా అభిషేకాలు జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం జేష్ట పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు శ్రీవారికి పంచామృత అభిషేకాలు, హోమాలు జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణ లతో మారుమ్రోగింది. అనంతరం భక్తులకు స్వామివారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు అందించారు.

## 8వ నుండి అమ్మవారి ఆలయములు తెరుచుటకు అనుమతి

విశాఖపట్నం : కోవిడ్-19 లాక్ డౌన్ కారణంగా ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం 21తేది నుండి భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు నిలుపుదల చేయుట జరిగినది. తదుపరి ఆన్ లైన్ ద్వారా భక్తుల కోరిక మేరకు వారి పేరున కొన్ని ఆర్జిత సేవలు నిర్వహించుట జరుగుచున్నది.

కేంద్ర ప్రభుత్వం 8వ నుండి ఆలయములు తెరుచుటకు అనుమతిని జారి చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వములు కమీషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయవాడ వారు కోవిడ్-19 లాక్ డౌన్ పరిస్థితులకు అనుగుణంగా జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి 10తేది నుండి ఈ దిగువ తెలిపిన నిబంధనలకు లోబడి భక్తులకు లఘు దర్శనము మాత్రమే కల్పించబడును. 1. శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులను పరిమితముగానే అనుమతించుట జరుగును. 2. 65 సంవత్సరముల పై బడిన వయోవృద్ధులు, గర్భిణీ స్త్రీ లను, 10 సంవత్సరములలోపు

వయసు కల వారిని దర్శనమునకు అనుమతించబడదు. 3. విధిగా మాస్కు ధరించిన వారిని మాత్రమే అనుమతించుట జరుగును. 4. ప్రవేశ మార్గము వద్ద ఏర్పాటు చేయబడిన కోళాయి వద్ద కాళ్ళు కడుగుకొని శానిటైజేషన్ చేసిన తదుపరి మాత్రమే క్యూలైన్ లోనికి ప్రవేశించుటకు అనుమతించబడుదురు 5. జ్వరం, జలుబు దగ్గు ఉన్న భక్తులు అనుమతించబడరు. 6. క్యూలైన్ లో నిర్దేశించిన మార్కులలో మాత్రమే సామాజిక దూరమును పాటించుచూ శ్రీ అమ్మవారి దర్శనమునకు వేచి ఉండవలెను. 7. అంతరాలయ ప్రవేశము కల్పించబడదు లఘు దర్శనము మాత్రమే కల్పించబడును. 8. ఆలయములోపల ఎటువంటి విగ్రహములను తాకరాదు 9. దర్శనమునకు విచ్చేయు భక్తులు విధిగా ఏదైనా గుర్తింపు కార్డు ఒరిజినల్ చూపించి, జెరాక్స్ కాపీని సమర్పించిన వారిని మాత్రమే అనుమతించబడును.

## ఇంటరాక్ట్ క్లబ్ ఆఫ్ వీసీసీ ఆధ్వర్యంలో మొక్కల నాటిన పిల్లలు



విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శనివారం చిల్డ్రన్స్ క్లబ్ పిల్లలందరూ పాల్గొన్నారు. ముందుగా మొక్కలు నాటారు. పిల్లలకు డ్రాయింగ్ పోటీలు పెట్టారు. షార్ట్ వీడియో ద్వారా వారి అనుభవాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమం ద్వారా నీరు, నేల, చెట్లను, పక్షులు ఎలా సంరక్షించుకోవాలి, చెట్లు ప్రాధాన్యత చిత్రాలు ద్వారా తెలియ జేశారు. పూలు, పండ్లు మొక్కలు మొత్తం 75 మొక్కలు నాటారు. మొక్కలను గ్రామంలో పిల్లలు నివసించే ప్రాంతంలో నాటారు. ఇంటరాక్ట్ క్లబ్ కోఆర్డినేటర్ డి. జగదీష్, వాలంటీర్ డి. శైలజ తో పాటు సి.హెచ్. డింగువర్ధన్, ఎం. లలిత, ఆర్.సంజయ్ జైకర్, జి. నిఖిల్ కుమార్, ఏరియా లో ఉండే పిల్లలు భౌతిక దూరాన్ని పాటిస్తూ మాస్కులు ధరిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోటరీ క్లబ్ విశాఖపట్నం ద్వారా ఏర్పాటుచేసిన ఇంటరాక్ట్ క్లబ్ నెలకి ఒక కార్యక్రమం చేస్తున్నది. లాక్ డౌన్ కారణంగా ఇంటికే పరిమితము అయిన పిల్లలను విజ్ఞాన వశీతులు చేయటానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించింది.

# కరోనా నియంత్రణకు సైనికుల్లా పనిచేయండి

### - గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక : గాజువాక నియోజకవర్గం లో కరోనా వైరస్ చాపకింద నీరులా విస్తరించడం ఆందోళనలో అధికారులు..... ఎన్నిజాగ్రత్తలు తీసుకున్న కేసులు పెరుగుతున్నాయి....గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జీవీఎంసీ జోన్ 5 లో ఉన్న అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసారు. రెడ్ జోన్ లలో పరిస్థితులు.. కేసులు పెరగడానికి గల కారణాలపై సమీక్ష జరిపారు. అధికారులు సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు ఇటీవల గాజువాక మండల పరిధిలో వడ్లపూడి లో తొమ్మిది...శ్రీనగలో 1, దువ్వాడ సెక్టార్ వన్ లో 2 రావడం ఆందోళనకర విషయమని నాగిరెడ్డి అన్నారు. రెడ్ జోన్ ఏరియాలో వున్న వారిని మాత్రం బయటకు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు అవసరమైతే నిత్యవసరాలు ను సిబ్బంది ఇళ్ళకు తీసుకువెళ్ళి ఇచ్చేలా చూడాలని అన్నారు. అలాగే అవసరమైతే తప్పా ప్రజలు బయటకు రాకూడదని ,అనవసరంగా బయట తిరవద్దని, అత్యవసర పరిస్థితుల్లో బయటకు వచ్చినట్లు అయితే మాస్క్ వేసుకొని, సానిటెసన్ రాసుకోవాలి అని మీ కుటుంబం సభ్యులు ప్రాణాలు మీ చేతుల్లో ఉన్నాయని కరోనా వ్యాప్తి చెందకుండా నివారించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఇదే విషయమై మైక్ ద్వారా ప్రచారం చెయ్యాలని అధికారులను అదేశించారు. లేదంటే పరిస్థితులు చేయిదాటుతుందని ఆందోళన వ్యక్తంచేసారు. చేపలు మార్కెట్ , చికెన్ సెంటర్ లలో రద్దీని నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. అలాగే ప్రతి ఒక్కరు భాద్యతతో సమాజిక దూరం పాటించాలి... పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడంలో అన్ని విభాగాల అధికారుల పనితీరును ప్రసంశించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం మనందరికి రావడం అదృష్టంగా భావించాలి అన్నారు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ శ్రీధర్ , ఎమ్మార్వోలు చిన్నికృష్ణ, సత్యనారాయణ,సౌత్ ఏసిపి రామాంజనేయరెడ్డి, సిఐ సూరినాయుడు, పైడిపునాయుడు, పిఎస్ ఎన్ రెడ్డి , లక్ష్మి, వైధ్యధికారులు జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# బౌన్సర్లకు నిత్యావసరాలు పంపిణీ




మధురవాడ : మహా విశాఖ జోన్ 1 పరిధి 8 వ వార్డు ఎండాడ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో భీమిలి ఇంఛార్జి సందీప్ పంచకర్ల చేతుల మీదుగా సుమారు 50 మంది బౌన్సర్లు కు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ లో ఎప్పుడు పర్యటించిన అతని వెంటే ఉండే బౌన్సర్స్ మరియు జిమ్ కోచ్ లకు ఈ కరోనా కష్ట కాలంలో అండగా ఉంటూ వాళ్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో 8వ వార్డు అభ్యర్థి శాఖరి శ్రీనివాస్ మరియు జనసైనికలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



గాజువాక: ఆటో, టాక్సీ డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా రెండవ విడతగా వ్యక్తిగత ఖాతాలలో రూ. 10వేలు చొప్పున అందజేసిన సంధర్భంగా పారిశ్రామిక ప్రాంతంలో పలు వార్డులలో వైకాపా శ్రేణులు అధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కృతజ్ఞతలను తెలిపారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, పశ్చిమ వైకాపా కన్వీనర్ డా. మళ్ళా విజయప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ పాలన చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం పథకాలన్నీ సకాలంలో అమలు చేస్తూ ప్రజల మన్నలను పొందుతున్నారన్నారు. అటువంటి ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టం అని అన్నారు. వాహన మిత్ర పథకం ఆటో, టాక్సీ డ్రైవర్లుకు ఒక వరం అని అన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ ఏడాది ఒక్కొరి ఖాతాలో పదివేల రుపాయలు జమ చేస్తుండడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా కార్పొరేటర్ అభ్యర్ధులు పి.వి.సురేష్, గుండపు నాగేశ్వరరావు, మాజీ కర్పోరేటర్లు కలిదిండి బద్రి, కన్నబాబు, దాడి సత్యన్నారాయణ, నాయకలు పొట్టిమూర్తి, గొందేశిసత్యన్నారాయణ, అధిక సంఖ్యలో ఆటో, టాక్సీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోసోదరుల కుటుంబాలకు ఆసరా-వాహనమిత్ర

### రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్



శ్రీకాకుళం : ఆటోసోదరుల కుటుంబాలకు ఆసరా వాహనమిత్ర పథకమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. ఎన్నడూ లేని విధంగా ఆటో సోదరులు, మాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్ధిక సాయాన్నందించే విన్నూత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని మంత్రి తెలిపారు. శనివారం ముబగాంలోని క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ వాహన మిత్ర పథక లబ్ధిదారులైన ఆటో, మాక్సీ, ట్యాక్సీ డ్రైవర్ లకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సందేశంతో కూడిన ధ్రువీకరణ పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కరోనా నేపథ్యంలో గతేడాది కన్నా ముందుగానే వాహన మిత్ర పథకాన్ని అందించడం జరిగిందన్నారు.. రెండవ విడతలో 14,973 మందికి లబ్ధి కలిగించడం చాలా హర్షదాయ కమన్నారు. రెండవ విడత వాహనమిత్ర ద్వారా రూ.14కోట్ల97 లక్షల30 వేల రూపాయలను జిల్లాలోని వాహనదారులకు అందించడం జరిగిందన్నారు. గతేడాది కన్నా 2,082 ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలంతా సుఖసంతోషాతలో వుండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రతీ ఒక్కరికీ రూ.10 వేలు వారి బ్యాంకు అక్కౌంటుకు జమ చేయడం జరిగిందన్నారు. ఈ సొమ్ముతో ఇన్సూరెన్స్, ఫిట్ నెస్ లు పొందాలన్నారు. ప్రతీ ఒక్కరూ మరమ్మత్తులు చేసుకుని, తమ వాహనాలను మంచి కండిషన్ లో పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ వడ్డీ సుందర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు టీ. దుర్గా ప్రసాదరెడ్డి, పి. శివరాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ కొత్తపల్లి శ్రీ హరిరాజు జయంతి వేడుకలు



ములగాడ: రాష్ట్ర తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరిరాజు 49 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 59 వ వార్డ్ తెదేపా శ్రేణులు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వార్డ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లాలం లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా శ్రీహరిరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీహరిపురం గుల్లలపాలెం జీవీఎంసీ హాస్పిటల్ లో ఉన్న రోగులకు పండ్లు, టాటా గ్లూకోజ్, బిస్కెట్లు అందజేసారు. ఈ సందర్భంగా లాలం లావణ్య మాట్లాడుతూ తేదేపా బలోపేతానికి శ్రీహరిరాజు చేసిన సేవలను మారువలేమని కొనియాడారు. ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతంలో తెదేపాలో బలమైన నాయకుడుగా ఉంటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఆయన ఆశయ సాధనకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ తెదేపా నాయకులు రామ్మోహన్ నాయుడు, నక్కలక్ష్మణారావు, పోతా బత్తుల శ్రీనివాస్ గారు,కుమారి,సత్తి బాబు,మిత్తి రెడ్డి శంకర్, రాంబాబు కుంచమ్మ, సత్య , కన్నబాబు, హరి యాదవ్ ,రాజకుమార్, ఓమ్మి సురేష్ యాదవ్ ,దేవర సంతోష్ యాదవ్ , వెంకట్రావు, మహేష్ యాదవ్ , దుర్గ ,భరత్ ,రొత్తుల కనక. తదితరులు పాల్గొన్నారు.

## దివ్య హత్య కేసులో వీడిన మిస్టరీ

విశాఖపట్నం : అందమే ఆమెకు శాపమైంది. నిండు నూరేళ్లు బతకాల్సిన ఆమె దుర్మార్గుల చేతుల్లో బలైపోయింది. అందాన్ని పెట్టుబడిగా పెట్టి కాసులు సంపాదించాలనుకుంది ఓ దుర్మార్గురాలు. అందుకు సహకరించనందుకు ఆమె ప్రాణాలను గాల్లో కలిపేసింది. గ్రేటర్ విశాఖ నగరంలో రెండు రోజుల క్రితం అక్కయ్యపాలెం చెక్కులురాయి బిల్డింగ్ వద్ద అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన దివ్య కేసులో వెలుగుచూసిన దారుణమైన విషయాలు.

దివ్య అనే యువతి అందాన్ని అడ్డుపెట్టుకుని ఆమెతో వ్యభిచారం చేయిస్తూ డబ్బులు సంపాదించాలని వివాహిత వసంత, ఆమె సోదరి ప్లాన్ వేసుకున్నారు. దివ్యను పెట్టుబడిగా పెట్టి వసంత గ్యాంగ్ డబ్బులు సంపాదిస్తోంది. ఇలా జరుగుతున్న క్రమంలో డబ్బులు పంపకం విషయంలో దివ్య, వసంత గ్యాంగ్‌కు మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో దివ్యను అంతమొందించాలని వసంత గ్యాంగ్ స్కెచ్ వేసింది. అంతే తడువుగా కుట్ర ప్లాన్‌ను అమలు చేశారు. దివ్యకు గుండు గీసి, కనుబొమ్మలు కత్తిరించి, వాతలు పెట్టి ప్రాణాలు తీశారు. కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. రెండో రోజుల్లోనే మిస్టరీని ఛేదించారు. దివ్య స్వస్థలం తూర్పు గోదావరి జిల్లాగా గుర్తించారు. నిందితులు వసంత, ఆమె సోదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరి కొందరు కోసం గాలింపు చేపట్టారు.

# విజయభాను
## సంపాదకీయం

### పరిశుభ్రతే ప్రధానం

ఇప్పుడు ఇల్లు.. వాకిలి.. పల్లె.. పట్నం అన్నీ కాంక్రీట్ మయం. అప్పట్లోవాకిట్లో కల్లాపి చల్లి, ఇడుపులకు అలుకు పూసేవాళ్లం. ఇంట్లోకి ఏ పురుగూ పుట్రా రాకపోయేది. కడపకు పసుపు పూసేవాళ్లం. వైరస్‌లు.. బ్యాక్టీరియాలు దాన్నిదాటుకొని ఇంట్లోకి రాకపోయేవి. లోపలికి వస్తే కచ్చితంగా కాళ్లు, చేతులు కడుక్కునేవాళ్లం. దుమ్ము, ధూళి ఉంటే శుభ్రమయ్యేవి. కరోనా కాదు కదా దానికంటే శక్తిమంతమైన వైరస్‌లు వచ్చినా ఏం చేయలేని జీవనశైలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనాపై పూర్తిగా దృష్టి సారించాయి. ఐసోలేషన్ సెంటర్స్ ఏర్పాటునుంచి మొదలుకుంటే విమానాలు రద్దు చేయడం వరకు అన్నీపకడ్బందీగా నిర్వహిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యేక బులెటిన్స్ విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించి, ముందస్తు జాగ్రత్త చర్యలుగా విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాలకు సెలవులు ప్రకటించింది. తగు జాగ్రత్తలు సూచించింది. మనం జాగ్రత్తగా ఉండటం ఎంత ముఖ్యమో అపోహలకు, వదంతులకు, అనుమానాలకు దూరంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని ప్రతిరోజూ సూచిస్తున్నది. కాబట్టి ప్రజలు అర్థం చేసుకోవాలి. కరోనా.. మహమ్మారే కావచ్చు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసేంత ప్రమాదకరమైందే అయుండొచ్చు. కానీ లోకాన్ని ముంచేంత శక్తి దానికున్నదా? బయట కరోనా గురించి చాలా చర్చ జరుగుతున్నది. జనాలు ఆందోళన చెందుతున్నారు. అదిగో కరోనా వచ్చె.. వచ్చె అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుందాం. ఈ వైరస్‌లు.. బ్యాక్టీరియాలు మన నియంత్రణలో లేనివా? వైరస్ అనగానే మన గుండెలెందుకు గుభేల్‌మంటున్నాయి? ఎందుకంటే.. మనం మారిపోయాం. నిరోధక శక్తి నుంచి ఆరో గ్య విరోధక శక్తి వైపు మారిపోయాం. భయానికి దగ్గరగా.. భద్రతకు దూరంగా వెళ్లిపోతున్నాం. ఈ భయం మనం ఏర్పరుచుకున్నదే. ఈ అలజడి మనం ఆపాదించుకున్నదే. కరోనా గురించి మనసులో రేగే ఒక చిచ్చు.. కలకలం మన ఆలోచనలను అల్లకల్లోలం చేస్తూ ఒక కొత్త ఫోబియాకు అవకాశం కల్పిస్తున్నది. కరోనా చైనా నుంచి వ్యాప్తి చెందింది.. నిజమే. జరుగాల్సిన నష్టమైతే జరుగుతూనే ఉన్నది. మనం చూస్తూనే ఉన్నాం. అయితే ఎక్కడినుంచి వచ్చిందో అక్కడికి తరిమేయలేమా? కట్టడి చేయలేమా? ముట్టడించిందని మూలుగుతూ కూర్చుందామా? మనపై దాడి చేస్తున్న కరోనా ఒక వైరస్ మాత్రమే. మన కంట్రోల్‌లో మనం ఉండి దానినుంచి తప్పించుకుంటే సేఫ్‌లో ఉంటాం. తలవంచితే చేదు జ్ఞాపకంగా మారిపోతాం. ఇంత జరుగుతున్న కరోనా కలకలం గురించి ఇటలీ ఏం చెప్పింది? మం చి గుణపాఠమే చెప్పింది. 'మేం తప్పు చేశాం.. మీరు చేయకండి' అని మంచి సందేశమిచ్చింది. 'వైరస్ వ్యాపిస్తుంది.. బయటకు వెళ్లొద్దు' అని ఇటలీ ప్రభుత్వం ఎంతగా మొత్తుకున్నా జనాలు పట్టించుకున్న పాపాన పోలేదు. ముందస్తు చర్యగా సెలవులు ప్రకటిస్తే.. విహారయాత్రలు, విం దులకు వెళ్లారు. ఇంట్లో నుంచి బయటకు రావొద్దని చెప్తే వినకుండా గుం పులు గుంపులుగా వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ సూచనను తేలికగా తీసుకున్నారు. ఒకరకంగా చాలా తప్పు చేశారు. ఇటలీ కరోనా మరణాల సంఖ్య ఎంత? 2,978 మంది. 35,713 మందికి కరోనా పాజిటివ్ ఉన్నది. ఇంకా ఎలా ఉండబోతుందో? దేశ పౌరులుగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సింది పోయి తేలికగా తీసుకున్నారు. ఏమైంది? ఇవాళ ఇటలీ ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఆ దేశం కరోనాను కట్టడి చేయలేదా? మందుల్లేకనా? డాక్టర్లు లేకనా? ఎందుకు పరిస్థితి ఇంతగా దిగజారింది? అంటే ఒక్కటే కారణం.. పౌరులకు స్వీయనియంత్రణ లేకపోవడమే. కేసుల సంఖ్య పెరుగడంతో వారికి ఎక్కడ ఐసోలేషన్ చేయాలో.. ఎక్కడ చికిత్స అందించాలో తెలియక అతలాకుతలమైన పరిస్థితి. ఇప్పుడు బాధపడుతున్నారు. 'మేం చేసిన తప్పు మీరు చేయకండి.. ప్రభుత్వం చెప్పిన సూచనలను పాటించండి' అంటూ మనకు సూచిస్తున్నారు. ఇటలీ అనుభవాల నుంచి మనం నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఇటలీ మాదిరిగా మన దగ్గరా పరిస్థితులు చేయి దాటిపోకుండా చూసుకోవాల్సింది మనమే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరోనాపై పూర్తిగా ద ృష్టి సారించాయి. ఐసోలేషన్ సెంటర్స్ ఏర్పాటునుంచి మొదలుకుంటే విమానాలు రద్దు చేయడం వరకు అన్నీ పకడ్బందీగా నిర్వహిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యేక బులెటిన్స్ విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించి, ముందస్తు జాగ్రత్త చర్యలుగా విద్యాసంస్థలు, ఇతర కార్యాలయాలకు సెలవులు ప్రకటించింది. తగు జాగ్రత్తలు సూచించింది. మనం జాగ్రత్తగా ఉండటం ఎంత ముఖ్యమో అపోహలకు, వదంతులకు, అనుమానాలకు దూరంగా ఉం డటం కూడా అంతే ముఖ్యమని ప్రతిరోజూ సూచిస్తున్నది. కాబట్టి ప్రజలు అర్థం చేసుకోవాలి.


## జీహెచ్ఎంసీ పరిధిలో పరీక్షలు వాయిదా



హైదరాబాద్ : తెలంగాణలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి మినహా రాష్ట్ర వ్యాప్తంగా టెన్త్ పరీక్షలు నిర్వహణకు అనుమతినిచ్చింది. కరోనా వైరస్ ఉధృతి కొనసాగుతున్నందున రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో పరీక్షలను వాయిదా వేయాలని న్యాయస్థానం ఆదేశించింది. దీంతో కరోనా వైరస్ కారణంగా వాయిదా పడ్డ పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇక జీహెచ్ఎంసీ పరిధిలోని విద్యార్థులను సప్లమెంటరీ పరీక్షలకు అనుమతించాలని ప్రభుత్వానికి సూచించింది. విద్యార్థులకు వైరస్ వ్యాప్తి చెందకుండా పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. జీహెచ్ఎంసీ, రంగారెడ్డి జిల్లాల్లో ఇప్పటికే పలు జాగ్రత్తలు తీసుకున్నామని పరీక్షలకు అనుమతివ్వాలన్న ప్రభుత్వ విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. కరోనాతో ఎవరైనా విద్యార్థి మరణిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థి మరణిస్తే ఆ కుటుంబానికి ఎన్ని కోట్లు ఇస్తారు? ఎవరు బాధ్యత తీసుకుంటారని ప్రశ్నించింది. పరీక్షల కన్నా విద్యార్థుల జీవితాలే ముఖ్యమని స్పష్టం చేసింది. కాగా పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతాలు కంటైన్‌మెంట్ జోన్లుగా మారితే ఏం చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించగా.. ఎలాంటి సమాధనం చెప్పలేదని తెలిపింది. జీహెచ్ఎంసీలో పాజిటివ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో లక్షల మంది విద్యార్థులను ప్రమాదంలోకి నెట్టలేమని న్యాయస్థానం అభిప్రాయపడింది.

కాగా పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ బాలకృష్ణ, సాయిమణి వరుణ్‌లు వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలపై శనివారం ధర్మాసనం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ సందర్భంగా తుది తీర్పును వెలువరించింది. హైకోర్టు తాజా తీర్పుతో పరీక్షలు నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల మధ్య భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోనుంది.

## డెమోక్రాటిక్ అభ్యర్థిగా జో బిడెన్



న్యూయార్క్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రట్ పార్టీ తరపున జో బిడెన్ అభ్యర్థిత్వం అధికారికంగా ఖరారయ్యింది. అధ్యక్ష పోటీకి అవసరమైన 1993 మంది ప్రతినిధులు మద్దతు బిడెన్‌కు లభించింది. అలాగే, అదే పార్టీకి చెందిన బెర్ని శాండర్స్ సైతం ఏప్రిల్‌లో పోటీ నుంచి తప్పుకోవడంతో బిడెన్‌కు మార్గం సుగమం అయ్యింది. దీంతో డెమొక్రట్ అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్‌తో మాజీ ఉపాధ్యక్షుడు బిడెన్ నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో తలపడనున్నారు.(నిరుద్యోగరేటుకు ఫ్లాయిడ్‌కు ముడి. 77 ఏళ్ల బిడెన్ 36 ఏళ్ల నుంచి సెనేటర్‌గా కొనసాగుతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి మూడోసారి ప్రయత్నించి విజయం సాధించారు. గతంలో రెండుసార్లు పోటీపడినా డెమొక్రాట్ల మద్దతు పొందలేకపోయారు. బరాక్ ఒబామా అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జో బిడెన్ 2009 నుంచి 2017 వరకు ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. త్వరలో జో బిడెన్ తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రతినిధులు తనకు మద్దతు ఇవ్వడంపై జో బిడెన్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన గౌరవమని పేర్కొన్నారు. అధ్యక్ష పదవి కోసం జరిగే యుద్ధంలో విజయం సాధించడానికి దేశవ్యాప్తంగా ఉన్న అమెరికన్ల ఓట్లను సంపాదించడానికి ఇక రోజూ ప్రయత్నిస్తా. ఇప్పుడు మనకు గౌరవం తెచ్చే ఉద్యోగాలు కావాలి.ప్రతి అమెరికన్‌కు సమన్యాయం జరగాలి. కరోనా నేపథ్యంలో కుంచించుకుపోయిన ఆర్థిక వ్యవస్థను తిరిగి బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది

. వారి అవసరాలు తీర్చి, సహాయపడే ఒక అధ్యక్షుడు కావాలి అని పేర్కొన్నారు. దేశం గతంలో ఎన్నడూ చూడని నిరుద్యోగాన్ని చవి చూస్తోందని,1960 తర్వాత అంతటి స్థాయిలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ట్రంప్‌పై పరోక్షంగా విమర్శించారు.

## జేసీ ప్రభాకర్‌రెడ్డిపై మరో కేసు



అనంతపురం : తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి తాజాగా మరో కేసు నమోదైంది. జేసీ ట్రావెల్స్ మాజీ ఉద్యోగులు నాగేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి ఫిర్యాదుతో జేసీ ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో ఐదుగురిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. అంతకు ముందు జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటి ముందు లారీ ఓనర్లు ధర్నాకు దిగారు. బీఎస్-3 వాహనాలను బీఎస్ - 4 వాహనాలుగా మార్చి తమకు అమ్మారని.. నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లారీ ఇంజిన్ నంబర్లను అక్రమంగా వాడుకొని తమ లారీలు సీజ్ అయ్యేందుకు కారణం అయ్యారంటూ ప్రభాకర్‌రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండడంతో పోలీసులు రంగప్రవేశం చేసి లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఫోర్జరీ డాక్యుమెంట్లతో బీఎస్-3 వాహనాలను జేసీ బ్రదర్స్ అక్రమ రిజిస్ట్రేషన్ చేయించి ప్రైవేట్ ఆపరేటర్లకు విక్రయించిన విషయం తెలిసిందే.

## ఏపీ సీఎంతో సినీ పెద్దల భేటీ..
### బాలయ్యకు ఆహ్వానం

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ఈ నెల 9న సినీ పెద్దలు సమావేశం కానున్నట్లు నిర్మాత సి. కళ్యాణ్ తెలిపారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చర్చించేందుకు ఈ నెల 9న మధ్యాహ్నం 3 గంటలకు సీఎం జగన్‌తో భేటీ కానున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణతో సహా టాలీవుడ్‌కు చెందిన అందరినీ ఆహ్వానించామన్నారు. అయితే జూన్ 10న బాలకృష్ణ 60వ పుట్టినరోజు వేడుకలు ఉండటంతో ఆయన ఈ సమావేశానికి రావటం లేదన్నారు. సీఎం జగన్‌తో భేటీ అనంతరం మీడియా సమావేశం నిర్వహించి అన్ని విషయాలు చెబుతామని సి. కళ్యాణ్ పేర్కొన్నారు.

ఇక ఇదే సమావేశంలో కరోనా లాక్‌డౌన్ కారణంగా నిలిచిపోయిన సినిమా షుటింగ్‌లకు అనుమతితో పాటు థియేటర్ల ఓపెన్, తదితర అంశాల గురించి కూడా సీఎం జగన్‌తో చర్చించే అవకాశం ఉంది.

### కరోనా సవాళ్ల సమయంలోనూ
## ఉత్పత్తుల విక్రయాల్లో ఆర్‌సీఎఫ్ ఘనత

*ఈ ఆర్థిక ఏడాదిలో అమ్మకాల ద్వారా రూ.100 కోట్లకు పైబడి ఆదాయం*
*మార్చి త్రైమాసికంలో మూడు రెట్లు పెరిగిన ఆర్‌సీఎఫ్ లాభం*
*2018-19తో పోలిస్తే, 2019-20లో 49 శాతం పెరిగిన లాభం*
*సంస్థ చరిత్రలోనే రికార్డు స్థాయిలో 28.40 శాతం డివిడెండ్ ప్రకటన*

న్యూఢిల్లీ : ప్రస్తుత కరోనా సమయంలోనూ, రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎఫ్) విజయవంతంగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం తొలి రెండు నెలల్లోనే, తన పారిశ్రామిక ఉత్పత్తుల అమ్మకం ద్వారా 100 కోట్ల ఆదాయాన్ని దాటింది.

**ముఖ్యమైన ఉత్పత్తులు :**

అమ్మోనియా - శీతలీకరణకు, ఉక్కు నైట్రైడింగ్, రాకెట్ల ఇంధనం, ఔషధాలు అమ్మోనియం నైట్రేట్ - బొగ్గు గనుల్లో పేలుడు పదార్థాలు . అమ్మోనియం బయో కార్బొనేట్ - బేకరీ ఉత్పత్పులు, తోళ్ళ శుద్ధి కర్మాగారాల కోసం మిథైల్ అమైన్స్- పురుగుమందులు, రంగులు, ఔషధాల కోసం కాన్సంట్రేటెడ్ నైట్రిక్ యాసిడ్: పేలుడు పదార్థాలు, ఔషధాల కోసం పలుచటి నైట్రిక్ యాసిడ్ - ఆభరణాలు, ప్రొపెల్లెంట్ కోసం ఆర్గాన్ - వెల్డింగ్ కోసం ఫార్మిక్ యాసిడ్ - రబ్బర్, తోళ్ల కోసం డై మిథైల్ ఫార్మామైడ్ - ఫైబర్లు, స్పాండెక్స్, పాలిమైడ్ల కోసం ద్రావకం డై మిథైల్ అసిటమైడ్ - పాలిస్టర్ ఫిల్మ్, యాక్రిలిక్ ఫైబర్ల కోసం ద్రావకం సోడియం నైట్రేట్ - ప్రొపెల్లెంట్స్, పేలుడు పదార్థాల కోసం 2019-20 నాలుగో త్రైమాసికంలో పన్నుల తర్వాత ఆర్‌సీఎఫ్ లాభం బాగా వృద్ధి చెందింది. 2018-19 నాలుగో త్రైమాసికం కంటే 190 శాతం ఎక్కువ సాధించింది. మార్చి త్రైమాసికంలో ఆర్‌సీఎఫ్ లాభం మూడు రెట్లు పెరిగి, రూ.48.47 నుంచి రూ.142.28 కోట్లకు చేరింది. 193.54 శాతం వృద్ధిని సాధించింది. 2018-19తో పోలిస్తే, 2019-20లో ఆర్‌సీఎఫ్ పన్ను తర్వాత లాభం 49 శాతం పెరిగింది. 2019-20లో పన్ను తర్వాత లాభం రూ.208.15 కోట్లు. అంతకుముందు ఆర్థిక ఏడాది లాభం రూ.139.17 కోట్లు. కార్యకలాపాల నుంచి వచ్చే వార్షికాదాయం ఏటా 9 శాతం పెరుగుతూ, రూ.9698 కోట్లకు చేరింది. ఇది ఆర్‌సీఎఫ్ చరిత్రలోనే అత్యధికం. ఆసీఎఫ్ బోర్డు 28.40 శాతం డివిడెండ్ ప్రకటించింది. ఇది కూడా సంస్థ చరిత్రలో రికార్డే. అంతకుముందు ఆర్థిక సంవత్సరం కంటే, 2019-20లో మొత్తం ఎరువుల అమ్మకాలు 7 శాతం పెరిగాయని ఆర్‌సీఎఫ్ సీఎండీ ఎస్.సి.ముద్గేరికర్ వెల్లడించారు. సంస్థ కాంప్లెక్స్ ఎరువు "సుఫాలా" అమ్మకాల్లో 15 శాతానికి పైగా వృద్ధి నమోదైందన్నారు. "ఆర్గానిక్ గ్రోత్ స్టిమ్యులాంట్", "వాటర్ సొల్యూబుల్ సిలికాన్ ఫెర్టిలైజర్" పేరిట 2019-20లో సంస్థ రెండు కొత్త ఉత్పత్తులను తీసుకువచ్చింది. రోజుకు 15 మిలియన్ లీటర్ల మురికినీటి శుద్ధి ప్లాంటును ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఖాతాలో విదేశాల నుంచి యూరియాను దిగుమతి చేసుకునేందుకు "స్టేట్ ట్రేడింగ్ ఎంటర్‌ప్రైజ్" గుర్తింపును ఆర్‌సీఎఫ్ పొందింది. 16 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను దిగుమతి చేసుకుంది.

### వైద్యరంగంలో
## మేకిన్ ఇండియా స్ఫూర్తి కావాలి
### పిసిసి కార్యదర్శి మూల వెంకట్‌రావు



విశాఖపట్నం : రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వైద్య వ్యవస్థ పై గౌరవ ముఖ్యమంత్రి వర్యులు దృష్టిసారించాలి అని పీసీసీ కార్యదర్శి మూల వెంకట్రావు కోరారు. వైద్య విద్య ను అందరికీ అందుబాటులోకి తేవాలి అన్నారు. మెడికల్ కళాశాలకు అయ్యే ఖర్చు తగ్గించాలి.దీని వల్ల మెరుగైన, సులభంగా, చౌకగా వైద్యం అందుకోగలుగుతారు. మేకిన్ ఇండియా స్ఫూర్తి వైద్యరంగంలో అమలు చేయాలి. ఈ సమయంలో సాంకేతికతను ఉపయోగించుకుని వైద్య రంగంలో పరికరాలు నైపుణ్యత ఉత్పాదకత మీద శ్రద్ధ వహించాలి.ఉదాహరణకు అరబిందో కంటి ఆసుపత్రి లో 75000 వేలతో చేయించుకునే కంటి ఆపరేషన్ ను 7500 రూపాయి లతో చేయించుకోవచ్చు. అలాగే ఆరోబిందో లాబ్స్ పేరిట 80 రూపాయలకే లెన్స్ తయారు చేస్తుంది. ఇది ప్రపంచ మార్కెట్లో 10 శాతం మాత్రమే వుంది. ఇటువంటి సంస్థలకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందించాలి.లేదా ప్రభుత్వమే పరిశ్రమ ను ఏర్పాటు చేయాలి.

చిన్న చిన్న వైద్య పరికరాలు చైనా లాంటి దేశాల నుంచి దిగుమతి చేసుకోకుండా స్థానికంగా వైద్య పరికరాల తయారీకి ప్రోత్సాహం అందిస్తే తక్కువ ధరకు రావడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. ప్రభుత్వం పరిశోధనలకు ఆర్థిక తోడ్పాటు ఇస్తే అందరికీ తక్కువ ధరకే పరికరాలు అందుబాటులోకి వస్తాయి. భారతదేశంలో పెద్ద పెద్ద సంస్కరణలు సంక్షోభ సమయంలో మాత్రమే జరిగాయి. 1970 సంవత్సరం లో హరిత విప్లవం, శ్వేత విప్లవం,1991 ఆర్థిక సంస్కరణలు దీనికి ఉదాహరణ. వైద్య ఆరోగ్య వ్యవస్థ పూర్తిగా బలోపేతం అవ్వాలంటే సమర్థవంతమైన , దూరదృష్టిగల మీలాంటి ముఖ్యమంత్రి ద్వారానే సాధ్యపడుతుందని ఆశిస్తున్నామన్నారు.

## దళిత ద్రోహి చంద్రబాబు

### - సుధాకర్ అంశాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధికి టీడీపీ యత్నం
### - విశాఖ జిల్లా మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆలంపల్లి రాజబాబు



విశాఖపట్నం : దళిత వైద్యుడు డాక్టర్ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని రాజకీయంగా లబ్ధి పొందేందుకు టిడిపి నాయకులు ప్రయత్నిస్తున్నారని విశాఖ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆలంపల్లి రాజబాబు విమర్శించారు. శనివారం వైసిపి నగర శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళితులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. దళితుడిగా ఎవరైనా పుట్టాలి అని అనుకుంటారా అని చంద్రబాబు గతంలో వాఖ్యానించారు అని గుర్తు చేశారు. దళిత ద్రోహి చంద్రబాబు అని అన్నారు. టిడిపి నేతలు అయ్యన్నపాత్రుడు, వంగలపూడి అనిత వైద్యుడిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాజకీయ లబ్ధి కోసం, ఉనికి కోసం, మనుగడ కోసం చంద్రబాబు డాక్టర్ సుధాకర్ అంశాన్ని వాడుకుంటున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దళితులకు అన్ని విధాల పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని, పలు కీలక పదవుల్లో దళితులను నియమించారని, మంత్రివర్గంలో పెద్దఎత్తున చోటు కల్పించారని చెప్పారు. టిడిపి నేతలు ఇకనైనా డ్రామాలు కట్టిపెట్టాలని సూచించారు. చంద్రబాబు, టిడిపి నేతల మాటలు నమ్మి మోసపోవద్దని డాక్టర్ సుధాకర్ కుటుంబ సభ్యులకు హితవు పలికారు. ఈ సమావేశంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు బోన్ శివరామకృష్ణ, ఇతర వైసిపి నాయకులు వై స్వర్ణమణి, విక్టర్, చలం తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు ప్రకాష్‌కు అస్వస్థత

### - జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే



విశాఖపట్నం : రెండు దశాబ్దాలకు పైగా పాత్రికేయ రంగంలో సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టు పి సూర్యప్రకాశరావు ఆకస్మికంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.. దీంతో కుటుంబ సభ్యులు.. పాత్రికేయ మిత్రులు తక్షణమే నగరంలోని కేర్ ఆస్పత్రికి తరలించి వైద్య చికిత్సలు అందిస్తున్నారు,, ఒక్కసారిగా షుగర్ లెవల్స్ తగ్గి బ్రెయిన్ స్ట్రోక్ రావడం తో అనుకోని విధంగా అపస్మారక స్థితికి చేరుకున్నాడు,.. అయితే మెరుగైన వైద్య సేవలు అందించడంతో ప్రస్తుతం కొంత వరకు కోలుకొన్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి,,, సీనియర్ జర్నలిస్టు ప్రకాష్ ను శనివారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి.. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు. పలువురు మిత్రులు. కేర్ ఆస్పత్రిలో పరామర్శించారు,, ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ కరోనా విపత్తు లో సైతం నిరంతరం విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధి కోసం పాటు పడుతున్న జర్నలిస్టులను ఆదుకోవలసిన బాధ్యత కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలదేన న్నారు,,, తక్షణమే జర్నలిస్ట్ లకు హెల్త్ కార్డ్స జారీ చేయడంతో పాటు మెరుగైన ఇన్సూరెన్స్ సదుపాయం కూడా కల్పించాలని శ్రీనుబాబు కోరారు,. లేనిపక్షంలో జర్నలిస్టుల కుటుంబాలు తీవ్ర ఇబ్బ శీదులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు,, కేర్ యాజమాన్య ప్రతినిదులు .. ఆసుపత్రి పబ్లిక్ రిలేషన్స్ అధికారి సుధాకర్,, ఈశ్వర్,. పలువురు పాత్రికేయ మిత్రులు ప్రకాష్ ను పరామర్శించారు.

# ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లు, నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను ఆదుకోవాలని 8న నిరసన

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లాలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో వేలాది మంది ప్రైవేటు టీచర్లు, లెక్చరర్లు, ఇతర సిబ్బందికి కరోనా లాక్‌డౌన్ కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇతర రంగాల వారికి అందిస్తున్న సాయంలో భాగంగా ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా తక్షణ సాయంగా కనీసం 10 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ నెల 8వ తేదీన నిరసన కార్యక్రమాన్ని జిల్లాలో, మండలాల్లో నిర్వహిస్తున్నాం. ఈ మేరకు జగదాంబ సిఐటియు కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించడమైనది. ఈ నిరసనలో ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో పనిచేస్తున్న బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాం.

2020 మార్చి-23 నుండి కరోనా లాక్‌డౌన్‌తో స్కూల్స్, కాలేజీలు మూతపడడంతో గత 3 నెలలుగా వీరందరికీ ఎటువంటి జీతాలు కానీ, ఆదాయాలు లేక సతమతమైపోతున్నారు. మరో 3 నెలలు స్కూళ్లు, కాలేజీలు తెరుచుకునే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో "బ్రతక లేక ప్రైవేట్ బడి పంతులు" అన్నట్లు వీరి పరిస్థితి నెలకొన్నది. ఒకవైపు జీతాలు లేక, మరోవైపు ప్రభుత్వం నుండి కూడా ఎటువంటి సాయం లేకపోవడంతో లాక్‌డౌన్‌లో దిక్కుతోచని స్థితిలో ప్రైవేటు స్కూల్స్, కాలేజీల సిబ్బంది ఉన్నారు. ఈ స్కూల్స్, కాలేజీల బస్సులలో పనిచేస్తున్న వేలాది మంది డ్రైవర్లు, క్లీనర్లుకు కూడా పనిలేక వారి కుటుంబాలు ఆకలితో అలమటిస్తున్నాయి. వెంటనే కలుగజేసుకుని ఇతర రంగాలలో వారికి అందిస్తున్న సాయంలో భాగంగా




ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా తక్షణ సాయంగా కనీసం 10 వేల రూపాయలు అందించి ఆదుకోవాలని పిటిఎల్‌పి జిల్లా నాయకులు వి.వి.శ్రీనివాసరావు, పి.మణి కోరారు.



31వ వార్డ్ గాజుల వీధిలో శుక్రవారం ఇంటి ఇంటికి మలేరియా సిబ్బంది తో సోడియం హైపో క్లోరైడ్ స్ప్రేయింగ్‌ను జిహెచ్‌ఎంసి వారి సహకారంతో చేయిస్తున్న ఎక్స్ కార్పొరేటర్ సాయి పూజా ఫౌండేషన్ ఛైర్మన్ వానపల్లి రవికుమార్, వార్డు సెక్రటరీ సారిపల్లి, మహేష్, రమాదేవి, రవి, లక్ష్మి, లీలా, వెంకీ, కృష్ణ, రాజు, వెంకటాద్రి, శ్రీనివాసు, జివియంసి మలేరియా హెల్త్ అసిస్టంట్ పబ్లిక్ హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ప్రజలు రవికుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# గర్భిణీలు, బాలింతలు, అనాధలకు... భోజనాలు పంపిణీ



విశాఖపట్నం : అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం.. 78 రోజులుగా... అలుపెరగకుండా.. వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు... ప్రభుత్వ ఘోషా ఆస్పత్రుల్లోని.. గర్భిణీలకు, బాలింతలకు వారి సహాయకులకు.. శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ భోజనాలు పంపిణీ చేసింది. లాక్ డౌన్ కారణంగా ఏ ఒక్క నిరుపేద ఆకలితో ఉండకూడదని ఆశయంతో.. 78 రోజులుగా.. అలు పెరగకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు సూరాడ అప్పారావు వెల్లడించారు. ప్రతీరోజు గర్భిణీలకు, శిశువుల తల్లులకు, మరియు వారి సహాయకులకు, కూరగాయలు అమ్మే రైతులకు, ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే పారిశుద్ధ్య సిబ్బందికి, ప్రజాసేవలో రాత్రి పగలు కష్టపడుతున్న పోలీసులకు, జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న క్యాబ్ డ్రైవర్లకు, చేపలు అమ్ముకుని జీవనం క్యాబ్ డ్రైవర్లకు, చేపలు అమ్ముకుని జీవనం సాగించే మత్స్యకార మహిళలకు, రోడ్లపై జీవనం సాగించే అనాధలకు... ఉదయం అల్పాహారం, రాగి జావ, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందజేస్తున్నామని తెలియజేశారు.

మనసున్న మారాజులు ముందుకు వచ్చి చేయూత అందిస్తే.. మరింత ఎక్కువ మందికి ఆహారం అందిస్తామని.. వివరించారు. ఆహార ప్యాకెట్లు పంపిణీ తోపాటు.. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేదల ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లు, పాల ప్యాకెట్, సబ్బులు రొట్టెలు, పాల ప్యాకెట్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేస్తున్నా మన్నారు... పోలవరపు అప్పలకొండ, దూడ రాజు, దూడ నూకరాజు, హరి, సూర్య చందరావు తదితరులు.. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు
# సీలింగ్ ఫ్యాన్‌లు నిత్యావసర వస్తువులు వితరణ



భీమునిపట్నం : తగరపువలస దగ్గర ఉన్న పాతచెరుకుపల్లి యూత్ సభ్యులు నిడిగట్టు వృద్ధాశ్రమం లో వృద్ధులకోసం మూడు సీలింగ్ ఫ్యాన్ లు నిత్యావసర వస్తువులు అందజేసారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో వృద్ధులు వేసవికాలంలో ఇబ్బందులు పడుతున్నారనీ, వారికోసం తమ వంతు చిన్ని సహాయం చేస్తున్నామనీ చెప్పారు. ఈ సందర్భంగా వుయ్ కేర్ యు మరియు హెల్పింగ్ హేండ్స్ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాత చెరుకుపల్లి యూత్ సభ్యులు, వుయ్ కేర్ యు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బార్క్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

### మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నర్మాల కుమార్

అచ్యుతాపురం : బార్క్ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి , మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్మాల కుమార్ కోరారు . శనివారం బార్క్ పర్యటనకు వచ్చిన అనకాపల్లి ఆర్డీఓ సీతారామారావుకు బార్క్ నిర్వాసితుల సమస్యలపై నర్మాల కుమార్ వినతిపత్రం అందజేశారు. 300 ఎకరాల డీ పట్టా భూములకు నష్టపరిహారం అందించాలని, జిరాయితిలో ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు స్థలాలు కేటాయించి నిర్మాణానికి ప్యాకేజి ఇవ్వాలని కోరారు . అలాగే దొప్పెర్ల రెవెన్యూలోని రావిపాలెం గ్రామప్రజలకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేయాలని , దోసూరు పంచాయతీలో అక్రమ నిర్మాణాలను తొలగించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజాన అప్పారావు, సిహెచ్ దేముడు ,కె దేముడు తదితరులు ఉన్నారు.



# ఇసుక తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



దేవరాపల్లి : మండలంలోని తిమిరాం శారదా నది పరివాహక ప్రాంతంలో నాటు బండ్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పై కేసు నమోద్ చేసినట్లు స్థానిక ఎస్ఐ పి.నరసింహమూర్తి తెలిపారు.

ముందస్తు సమాచారం అందడంతో శనివారం తన సిబ్బందితో తిమిరాం వంతెన వద్ద రెండు నాటు బండ్లతో ఇసుక, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శారదానదిలో ఇసుక అక్రమరవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ ఐ తెలిపారు.

## ఉపాధి కూలీలకు
# కనీస సౌకర్యాలు కల్పించాలి

### - టీడీపీ నేత పైలా ప్రసాదరావు



దేవరాపల్లి : ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, పైలా ఫౌండేషన్ అధినేత పైలా ప్రసాదరావు డిమాండ్ చేశారు. మండలంలోని నాగయ్యపేట పంచాయతీ పరిధిలో గల సన్యాసి చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలను శనివారం ఆయన కలిసి కూలీల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మండుటెండలో పని చేస్తున్న 180 మంది ఉపాధి కూలీలకు మజ్జిగ, అరటిపండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

కరోనా వైరస్ లాక్ డౌన్ పరిస్థితుల్లో ప్రభుత్వం కూలీలకు కనీస వసతులు కల్పించడంలో విఫలమైందని ప్రసాద రావు ప్రభుత్వ పని తీరు పై మండి పడ్డారు. ఆయన వెంట కర్రి శ్రీను,కర్రి చంద్రరావు, పరవాడ రవి, గట్రెడ్డి కొండలరావు,నంబారు పవన్, లెక్కల సత్యనారాయణ,విస్సా రపు వెంక టేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఉపాధి పనులు గుర్తింపునకు చర్యలు

గొలుగొండ : ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో పనులు గుర్తింపునకు చర్యలు తీసు కోవాలని ఉపాధి హామీ పథకం ఏపిఒ సుప్రియ, వెలుగు ఎపిఎం గోవిందరావు అన్నారు. శని వారం ఉపాధి హామీ కార్యాలయంలో వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బం దితో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో వారు మాట్లాడుతూ అడిగిన వారందరికీ జాబ్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు కూలీలు పాల్గనే విధంగా చూడాల్సిన బాధ్యత విఆర్‌పిలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ క్రాంతి పథం సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.



## కష్టకాలంలో పాడిరైతులకు తోడుగా బోనస్

### హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు



అచ్యుతాపురం : కరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న పాడిరైతులకు తోడుగా హెరిటేజ్ డెయిరీ రూ. 2.16 కోట్లు బోనస్ విడుదల చేసినట్లు అచ్యుతాపురం శాఖ డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు అన్నారు. శనివారం ఆయన మండలంలో వెదురువాడ గ్రామంలో హెరిటేజ్ డెయిరీకి పాలు సరపరా చేసే 31 మంది పాడిరైతులకు రూ .1.20 లక్షలను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతుల ఆర్థికాభివృద్దే ద్యేయంగా హెరిటేజ్ డెయిరీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు , నరసింహమూర్తి , వరలక్ష్మి, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## చురుగ్గా ఉపాధి పనులు

గొలుగొండ : మండలంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎప్పటి వరకు లాక్‌డౌన్ కారణంగా పనుల కోసం వెళ్లడానికి కూలీలు భయపడేవారు. ఇటీవల ప్రభుత్వం లాక్‌డౌన్ చదవడం వల్ల ఇప్పుడు ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతేకాకుండా వేసవి కాలం వలన ప్రభుత్వం ప్రతి ఒక్క వ్యక్తికి అదనంగా డబ్బులు చెల్లించడం జరుగుతుంది కనుక దీనిపై కూలీలు పనుల మీద శ్రద్ధ పెట్టి ఎక్కువ మంది కల్పించడం జరుగుతుంది. అంతేకాకుండా పిఆర్‌పిఎల్‌కి ప్రభుత్వం టార్గెట్ కూడా పెట్టడం జరిగింది. ఇవన్నీ కలిపి కూలీలకు పని కల్పించడంతో పాటు డబ్బులు కూడా రెండు వారాలకు ఒకసారి డబ్బులు కూడా ఖాతాలోనే రావడంతో ప్రజలు పనులపై ఎక్కువగా దృష్టి పెట్టడం జరిగింది.

# నాడు- నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



శ్రీకాకుళం : పాఠశాలల్లో చేపడుతున్న నాడు నేడు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. శ్రీకాకుళం మండలంలో కల్లేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.18.25 లక్షలతో చేపట్టిన నాడు నేడు పనులను కలెక్టర్ శని వారం పరిశీలించారు. పనులు పూర్తి నాణ్యతతో ఉండాలని ఆదేశించారు. కార్పొరేట్ తరహాలో పాఠశాలలు కనువిందు చేయాలని సూచిం చారు. ప్రతి విద్యార్ధి ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా పరిస్ధితులు ఉండాలన్నారు. ప్రభు త్వం నాడు నేడు కార్యక్రమం క్రింద వసతులు కల్పించుటకు చర్యలు తీసుకోవడం చిన్నారుల బంగారు భవితకు నాంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఎటువంటి ఫీజు తల్లిదండ్రులు చెల్లించాల్సిన అవసరం లేదని అన్నారు. నాడు నేడు కార్యక్రమంలో చేపడుతున్న పనుల వలన పాఠశాలల్లో ఆహ్లాదకర పరిస్ధితులు ఏర్పడతాయన్నారు. ఆంగ్ల మాధ్యమ బోధనకు ప్రభుత్వం ఉపక్రమించే దిశగా ఉండటం, పాఠశాలలో మంచి వాతావరణం కలుగజేయడం ద్వారా వచ్చే విద్యా సంవత్సరం నుండి అధిక సంఖ్యలో విద్యార్ధులు చేరుతారని అందుకు తగిన విధంగా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. నాడు నేడు క్రింద పనులు చేస్తున్న ప్రతి పాఠశాలలో గ్రానైట్ ఫ్లోరింగు వేయాలని, భవనాలకు మంచి సందేశాత్మకంగా ఉండే చిత్రాలతోపాటు ఆహ్లాదాన్ని, వినోదాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించే సందేశాత్మక చిత్రాలు ఉండాలన్నారు. చిన్నారులు బడిని విడిచిపెట్టి వెళ్ళలేని స్థితి ఉండాలన్నారు. మనస్సుకు ఆహ్లాదం ఉంటే ప్రశాంతంగా ఉండి విద్య పట్ల దృష్టిసారిస్తారని అన్నారు. తరగతి గదులు, భవనాలు మనోహరంగా ఉండాలని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం చేయుటకు భోజన శాల ఉండే పాఠశాలల్లో భోజన శాల ప్రత్యేక వాతావరణం కనిపించాలన్నారు. మరుగుదొడ్లు స్టార్ హోటల్ కు తీసిపోరాదని స్పష్టం చేసారు. మంచి నాణ్యమైన పరికరాలు వినియోగించాలని, రన్నింగు వాటర్ కల్పించాలని ఆదేశించారు. ఆధునాతన మోడల్ ఉండే ఎల్.ఇ.డి విద్యుత్ దీపాలు, స్విచ్ లు, ఫ్యాన్ లు ఉండాలన్నారు.

పనుల్లో ఎటువంటి పరిస్థితుల్లోనూ నాణ్యత లోపం ఉండరాదని స్పష్టం చేసారు. పనులు త్వరగా చేపట్టాలని అన్నారు. జిల్లాలో వివిధ కారణాల వలన నాడు నేడు పనుల పురోగతి తక్కువగా ఉందని వేగం పెంచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి కె.చంద్ర కళ, విద్య, సంక్షేమ మౌళికసదుపాయల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీరు కె.భాస్కర రావు, సహాయ కార్యనిర్వాహక ఇంజనీరు కిరణ్ కుమార్, సమగ్ర శిక్షా అభియాన్ ఏపిసి పి.వి.రమణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువ పనులు పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ గోవిందరావు సిబ్బంది



భీమునిపట్నం : గత రెండు నెలలుగా జీరుపేట నుండి చెరువు పక్కకు నీరు వెళ్లక ఎక్కడ నీరు అక్కడే ఆగి ప్రజలు దోమలతో దురువాసన తో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై భీమిలి నియోజకవర్గ ఇంచార్జి మహేష్ దృష్టికి పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, తీసుకు వెళ్లగా జివిఎంసి వారు స్పందించి శనివారం జోనల్ కమీషనర్ గోవిందరావు , ఏసీపీ అరుణ, ఏఈ సుమన్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మి నాయ ౦డులు పాల్గొని కాలువ తీయిం చారు. వారికి గ్రామ ప్రజలు ధన్య వాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో బింగి హరి కిరణ్ రెడ్డి,జీరు వేణు గోపాల్ రెడ్డి,సరగడ శివారెడ్డి, మరియు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## మలుపు వద్ద మిల్లర్ ఆగిపోవడంతో రాకపోకలకు అంతరాయం?



అరకులోయ : మండలంలోని గన్నెల పంచాయతీ. తడక గ్రామ సమీపంలో గల మలుపు వద్ద కాంట్రాక్ట్ మిల్లర్లు రోడ్డు మధ్యలో ఉండిపోవడం వల్ల రాకపోకలకు అంతరాయం కలిగించింది శనివారం వారపు సంత కావడంతో ఆయా పంచాయతీల ప్రజలు రాకపోకలకు మలుపు వద్ద మిల్లర్ ఆగిపోవడంతో ఇబ్బందిగా ఉందని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు. అంతేకాకుండా గ్రామంలో రోడ్డు మధ్యలో వదిలివేయడం వల్ల చిన్నపిల్లలు రోడ్డు దాటడానికి కూడా భయాందోళన ఉందని గ్రామస్థులు వాపోతున్నారు.

## మిథనాల్ వినియోగం, రవాణాలో జాగ్రత్తలు వహించాలి





విజయనగరం : స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. శ్రీదేవీ రావు విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి ఆదేశాల మేరకు, ఎన్ ఈబి అదనపు ఎస్పీ, కుమారి. ఎన్.శ్రీదేవీ రావు మరియు అసిస్టెంట్ కమీషన్ బాబ్లీరావు ఆధ్వర్యంలో

ఎబి సిబ్బందితో పూసపాటిరేగ మండలంలోని ఎస్.ఎం.ఎస్ మరియు మైలాన్ కంపెనీలలోగల మిథనాల్ యూనిట్లను, రికార్డులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు మాట్లాడుతూ - విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి ఆదేశాలమేరకు పూసపాటిరేగ మండ లంలో గల ఎస్.ఎం.ఎస్ ఫార్మా స్యుటికల్స్ మరియు మైలాన్ లేబరేటరీలలో గల మిథనాల్ యూనిట్లలో తనిఖీలు నిర్వహించామని, రికార్డులు మరియు భౌతికంగా ఉన్న నిల్వలలో ఎటువంటి తేడాలు లేనట్లుగా గుర్తించామన్నారు.

## 902 మందికి ఇల్లు స్థల పట్టాలు మంజూరు

- తహసీల్దార్ జె.రమేష్‌బాబు



దేవరాపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయితీ పరిధిలో 902 మందికి ఇల్లు స్థలాల కొరకు పట్టాలు మంజూరు అయినట్లు తహసీల్దార్ జె. రమేష్ బాబు తెలిపారు. ఈ మేరకు తమ కార్యాలయంలో శనివారం సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జులై 8 న మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చే ప్రక్రియ దాదాపు పూర్తయ్యాయన్నారు. దేవరాపల్లి మండలంలో పట్టాలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారుఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు అప్పలస్వామి, శ్రీనివాస్, వి ఆర్ ఓ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో 5000 మొక్కల పంపిణీ



విశాఖపట్నం : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శనివారం పర్యావరణ ప్రాముఖ్యత తెలియజేయడానికి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆలోచన మేరకు జగదాంబ దగ్గర అవగాహన సదస్సు జరిగింది. వాయు కాలుష్యం అరికట్టడానికి విశాఖపట్నం లో ఉన్నటువంటి పరిశ్రమల యాజమాన్యాలు అన్ని తగు చర్యలు తీసుకోవడమే కాకుండా.. పచ్చదనం పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని అలా చేయలేని కర్మాగారాలను సీజ్ చేయాలని.. కోరడం జరిగింది ..రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ కాలుష్య నియంత్రణ శాఖ ప్రజలందరికీ ఉచితంగా మొక్కలు పంపిణీ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది తర్వాత వాహనచోదకులకు ఐదు వేల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి.ఎ.నారాయణరావు.. విశాఖ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంఛార్జి కోవిడ్- 19 గుత్తుల శ్రీనివాసరావు, ఇంఛార్జ్ కోవిడ్-19 గుత్తుల శ్రీనివాసరావు, నగర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తోట వాసుదేవరావు, రాష్ట్ర కన్వీనర్ అబ్రహం సుమంత్, ప్రముఖ పర్యావరణ వేత్త డీజే భరత్ రెడ్డి, ప్రతినిధి డాక్టర్ బి.విజయ భాస్కర్ డాక్టర్ వెస్లీ డాక్టర్ - శ్యాంసుందర్ నాయుడు, న్యాయవాది యం.లేపాక్షి పాల్గొన్నారు.

## సచివాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కమిషనర్



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం ప్రభుత్వం వారు పిలుపునిచ్చిన విధంగా ఈ మాసం అన్ని శనివారంలు పరిశుభ్రతా దినములుగా పాటించవలసియున్నందున, ఈ శనివారం కమిషనర్ స్వయంగా నగరపాలక సంస్థ కార్యాలయ లోపలి ప్రాంతం, వెలుపలి ప్రాంతంలు పరిశుభ్రం చేయుటలో సిబ్బంది ఎట్లు పాల్గొనినారో తనిఖీలు చేసినారు. అదేవిధంగా కార్యాలయ ఆవరణలో చెత్త ఎక్కడ పడితే అక్కడ పారవేయకుండా నిర్ణీత ప్రదేశములలో మాత్రమే వేసేలాగ అన్ని విభాగముల వద్ద చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని ఆదేశించినారు. నగరపాలక సంస్థ సర్వ సభ్య సమావేశ మందిరమును సందర్శించి సదరు భవనమును పురాతన కట్టడంగా పరిరక్షించాలని, కాకినాడ నగరమునకు ఇంత పురాతన కట్టడం ఉన్నదని ప్రజలకు తదుపరి తరాల వారికి తెలిసే విధంగా భవిష్యత్తులో ఆధునిక నిర్మాణాలు చేపట్టినా సదరు భవనమును సందర్శనా భవనము (మ్యూజియం)గా ఉంచుకోవాలని తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయమునకు వచ్చు ప్రజలు మంచి పరిశుభ్ర వాతావరణంలోకి అడుగుపెట్టిన అనుభూతి కలి గేలా పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందు నిమిత్తం ప్రభుత్వం వారు పిలుపునిచ్చిన విధంగా ప్రతి శనివారంను పరిశుభ్రతా దినోత్సవంగా అందరు సిబ్బంది పాటించాలని ఉద్ఘాటించారు. తదుపరి కమిషనర్ వారు నగరపాలక సంస్థ పరిధిలో నున్న అన్ని సచివాలయాలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనుచున్నాయో లేదో పరిశీలించినారు. అందులో భాగంగా మొదటిగా సి.బి.ఎస్.భవనం రామారావుపేట నందు ఉన్న సచివాలయంను సందర్శించినారు.

సచివాలయ సిబ్బంది అందరూ విధిగా వారి వారి కార్యాలయ పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేనియెడల తగు క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించినారు. కమిషనర్ వారి శుక్రవారం కార్యక్రమంలో అదనపు కమిషనర్ సి.హెచ్.నాగ నరసింహరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.సత్యనారాయణ రాజు, ప్రజారోగ్య విభాగఅధికారి పి. ప్రశాంత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడేలా చర్యలు

- ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి : ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని పి హెచ్ సి ని శనివారం ఆయన సందర్శించారు. రోగులకు మెరుగేనా సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. అనంతరం పి హెచ్ సి ఆవరణంలో డయేరియా షెడ్డు, ఆయుర్వేద వైద్యశాల నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, చింత సత్య వెంకటరమణ, శరారి నాయుడు, వైద్యాధికారి ఎస్ లలితా, బి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను ఆదరించాలి

- జర్నలిస్టు సురేష్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు

- అభినందించిన జమ్మలమడక, తాతాజీ



కాకినాడ రూరల్ : ప్రతి ఒక్కరు వృద్దులను ఆదరించాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి జమ్మల మడక నాగమణి,మాదరపు తాతాజీలు అన్నారు.శనివారం యువ కాకినాడ రూరల్ కాపునాడు అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు బిందాన సురేష్ జన్మదిన వేడుకలు రాజేంద్రనగర్ గైగోలుపాడులో ఆదర్శ వయోవృద్ధుల ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి ఉండాలని....తనకు కలిగిన దాంట్లో కొంత సొమ్ము సేవా కార్యక్రమాలకు వినియోగిం చాలన్నారు. సురేష్ జన్మదినవేడుకలు వృద్ధాశ్రమంలో జరుగపుకోవడం అభినందనీయమన్నారు.ప్రతి ఒక్కరూ జర్నలిస్ట్ సురేష్‌ని స్ఫూర్తిగా తీసుకొని శుభ కార్యాలు, పర్వదినాల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి సురేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాని టైజర్లు, మాస్కులు,పండ్లు, మిఠాయి పంపిణీ చేసారు.ఈ వేడుకల్లో మార్కెట్ డైరెక్టర్ రెడ్డి నాయుడు, రమణయ్య పేట గ్రామ కార్యదర్శి గుబ్బల విజయ్, వైఎస్సార్ సీపీ నాయకులు విత్తనాల రమణ ,వరప్రసాద్ ,రమణమూర్తి, మాజీ ఎంపీటీసీ రాయుడు నాగేశ్వర్రావు,నున్న వెంకటేశ్వరరావు, మేడిశెట్టి నాగు ,సోమేశ్వర రావు, చంటిబాబు, తిరగటిలక్ష్మీ కుమారి, కొప్పిశెట్టి పార్వతి ,చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు రాయవరపు ప్రభాకర్,రూరల్ సీనియర్ పాత్రికేయుడు వివిఎస్ ప్రకాష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్య క్షులు బొండాడ భాస్కర్, సుకుమార్,రాజ్ కుమార్, మాధవరపు సత్యనారాయణ,ఐఎంబి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌కు త్వరలో నూతన భవనం : కమిషనర్

కాకినాడ : కాకినాడ నగర పాలక సంస్థకు కమీషనర్‌గా తొలిసారిగా ఐఎఎస్ అధికారి శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నియమించిన సందర్భంగా గొడావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారటీ (గుడా) మాజీ డైరక్టర్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.ఎన్. అసోసియేట్స్ అధినేత ఇంజనీర్ గట్టి సత్యన్నారాయణ కలిసి దుశ్శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్థావిస్తు ప్రత్యేక లేఖను కమీషనర్‌కు గట్టి సత్యన్నారాయణ అందజేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ తాలూకు వివిధ సేవలు ప్రజలకు అందుతున్న అంశంపై మరియు నగరంలోని వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు పర్యటనలు చేస్తూ ప్రజలనుండి వివిధ అంశాలను స్వీకరిస్తున్నానని చెప్పారు.

# ప్రజా సంకల్పయాత్ర హామీలు పూర్తి అమలు

## - వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె రాజు





అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వార్డు రైల్వే న్యూ కొలని వార్డు ఆఫీసులో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 42వార్డులో 200మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసి అనంతరం రెండో ఏడాది ఆటో సోదరులకు 10వేలు వేసినందుకు గాను సీఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి భారత్ ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని గతంలో %ఒఞ% ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను పట్టించుకోకుండా కేవలం స్వలాభం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తుంటే అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఈ రాష్ట్రలో ఉన్న ప్రజలందరితో మమేకమవ్వాలి ప్రజలు కష్టాలు తెలుసుకోవాలని ఉద్దేశంతో ఆరోజు ప్రజా సంకల్ప యాత్ర ద్వారా 14నెలలు పాటు ఈ రాష్ట్రంలో పాదయాత్ర చేసినప్పుడు ప్రతి అడుగులో కూడా మహిళలుతో, రైతులతో, శ్రామికులతో, వికలాంగులుతో అందరితో మమేకమై వారి కష్టాలను విని నేను విన్నాను - నేను వున్నాను అని ధైర్యం చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన దానికంటే మిన్నగా చెప్పిన సమయం కంటే ముందుగా సంక్షేమ పథకాలు అమలు చేస్తు మంచి మనసున్న మా రాజుగా మనందరి మనసుల్లో నిలిచిపోయారని అన్నారు.

ఈ కార్యక్రమంలో 42వార్డు అభ్యర్థి ఆళ్ళ లీలావతి,ఆళ్ళ శ్రీను,షైక్ జుబేర్,బులుసు జగదీష్,చరణ్,మీసాల అప్పారావు,గాలి ప్రసాద్, వెంకటేష్, నాగమణి, మాలతి, మంజుల, కాజా, శంకర్42వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ తోనే ఆలయ ప్రవేశం : శాంతి



విశాఖపట్నం : భక్తులకు సోమవారం నుంచి ఆలయ ప్రవేశం కల్పిస్తున్న నేపద్యంలో ధ్వజస్తంభం, దేవతా విగ్రహాలను తాకరాదని దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ శాంతి కళింగిరి తెలియజేశారు. శనివారం సాయంత్రం దేవాదాయ శాఖ కార్యాలయంలో ఆలయాల అధికారులు, దేవాదాయ శాఖ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవిద్ -19 నేపథ్యంలో లాక్ డౌన్ అమల్లో ఉన్నందున భక్తులు విధిగా మాస్కులు ధరించాలని, ఆధార్ కార్డులు తీసుకురావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ముందుగా ఆలయ ఆవరణలో కాళ్లు కడుక్కోవాలని ఆ తర్వాత చేతిని శానిటైజర్ తో శుభ్రపరుచుకుని నిర్దేశిత క్యూ లైన్ లో భౌతిక దూరం పాటిస్తూ నిల్చోవాలని , చెప్పారు. ఆలయ ఆవరణలో గుమిగూడి మాట్లాడరాదని, 65 ఏళ్ళ దాటిన వారు, చెప్పారు. ఆలయ ఆవరణలో గుమిగూడి మాట్లాడరాదని, 65 ఏళ్ళు దాటిన వారు, పిల్లలకు ఆలయ ప్రవేశం లేదన్నారు. కరోనానేపథ్యంలో భక్తులు పూర్తిగా సహకరించాలని కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలను ప్రతి భక్తులడు తూ. చా తప్పక పాటించాలని శాంతి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షకులు ఎం.ప్రసాద్, కె. ఎల్. సుధారాణి ఇన్స్పెక్టర్లు శ్రీధర్, శ్రీనివాసరాజు, వసంత కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ల్యాండ్ మరియు

# కాఫీ ప్లాంటేషన్ ఫిట్టింగ్ పనులు పర్యవేక్షణ

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.కూర్మారావు

అనంతగిరి : అనంతగిరి మండలం లోని బొర్రా, కొనాపురం, కితలంగి, కరాయిగూడా గ్రామాల్లో MGNREGS కింద చేపడుతున్న లాండ్ టెర్రసింగ్ మరియు కాఫీ ప్లాంటేషన్ పిట్టింగ్ పనులు పర్యవేక్షించడం జరిగింది.వేతన కూలీలకు చెల్లింపులలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడుగగా అందరికి సకాలంలో అందుతున్నాయని, ఇబ్బందులు లేవని సంతృప్తిని వ్యక్తం చేశారు. అదేవిధముగా వంటలమామిడి, లిడ్డంగి గ్రామాలలోని మంచినీటి వనరుల మరమ్మతులపై కార్యదర్శికి అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు కూర్మారావు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.



# దళితుల సమస్యలు పరిష్కరించాలి

## కమిషనర్‌కు నక్కా చిట్టిబాబు వినతి

కాకినాడ : కాకినాడ స్మార్ సిటిలో 50డివిజనిలలో అపరిష్కృ తంగా ఉన్న దళితుల సమస్యల పరిష్కారనికి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటి సభ్యులు నక్కా చిట్టిబాబు కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమీషనర్‌ను చిట్టిబాబు ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసారు.ఈసందర్భంగా పలు సమస్యలను చిట్టిబాబు కమీషనర్ దృష్టికి తీసుకొచ్చారు.దీనిపై స్పందించిన కమిషనర్ సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని న్యాయపరమైన సమస్యలు పరిష్క రించేందుకు తన సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు కాకి లేటి రవీంద్ర, కుంచంగి రఘు,పిల్లి శివకుమార్, సిద్ధాం తుల కొండబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ సారా నిల్వలపై మాటు వేస్తున్న సిఐ ఎస్సై



అన్నవరం : తూ.గో.జిల్లా రౌతులపూడి మండలం బంగారాయపేట శివారులో నాటు సారా తయారీ కేంద్రం పై ప్రత్తిపాడు సిఐ సన్యాసిరావు,అన్నవరం ఎస్సై మురళీమోహన్ దాడి చేసి సుమారు 2 వేల లీటర్ల బెల్లపు ఊటను ద్వంసం చేసారు.

అదేవిధంగా అక్కడ ఉన్న 20 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి పట్టుకొన్నారు.

# శ్రీరాంపురం రుద్ర భూమి పరిశీలన



గొలుగొండ : మండలంలో శ్రీరాంపురం గ్రామానికి చెందిన రుద్ర భూమి రహదారి కోసం శ్రీరాంపురం గ్రామానికి చెందిన కొంత మంది రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు మేరకు శ్రీరాంపురం రుద్ర భూమి రహదారి రెవెన్యూ అధికారులు పరిశీలన చేశారు. దీని విషయమై చుట్టుపక్కల రైతులు అభ్యంతరం తెలపడంతో కొత్త జోగుంపేట వైసిపి నాయకులు సిహెచ్.రమేష్, శ్రీరాంపురం చెందిన కొంత మంది ఆయన వెంట ఉండి రహదారి చూపించాలంటూ రెవెన్యూ సిబ్బంది అడగటంతో రెవెన్యూ సిబ్బంది రికార్డులు పరిశీలించి తర్వాత నిర్ధారణ చేయడం జరుగుతుందని విలేకర్లకు తెలిపారు.

# ఎస్ఈబి దాడులలో భారీగా ఇసుక, మద్యం స్వాధీనం

## - స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్. శ్రీదేవీ రావు









విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో దాడులు నిర్వహించి, 614 టన్నుల ఇసుక అక్రమ నిల్వాలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న 01 ఇసుక లారీ, 2 ఇసుక ట్రాక్టర్లు, 490 సారా పాకెట్లు, 20 లీటర్లు సారా, 240 సారా బాటిల్లు ద్వంసం చేశారు. 59 క్వార్టరు బాటిల్లు అక్రమ మద్యం, రూ. 3,330/-లు విలువ చేసే ఖైనీ, గుట్కా నిల్వాలు, 2900 కిలోల విడి ఎన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్ ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీ రావు తే. 06-06-2020 ది, శనివారంనాడు తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీమతి బి. రాజకుమారి ఆదేశాలతో ఎ ఈ బి అదనపు ఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, ఎస్.ఇ.బి సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు.

ఈ దాడులలో భాగంగా ఎల్.కోట పిఎస్ పరిధిలో 446 టన్నుల ఇసుక అక్రమ నిల్వాలు, గరివిడి పి.ఎస్ పరిధిలో 112టన్నుల ఇసుక అక్రమ నిల్వాలు, జామి పి.ఎస్ పరిధిలో 56 టన్నుల ఇసుక అక్రమ నిల్వాలు, అక్రమంగా ఇసుక తరలిస్తున్న నెల్లిమర్ల పిఎస్ పరిధిలో 01 ఇసుక లారీ, బొబ్బిలి పి.ఎస్ పరిధిలో 02 ఇసుక ట్రాక్టర్లు, స్వాధీనం చేసుకొని, 09 మందిని అదపులోనికి తీసుకొన్నామని, అదే విధంగా పాచిపెంట పి.ఎస్ పరిధిలో 400 సారా పాకెట్లు, సీతానగరం పి.ఎస్ పరిధిలో 90 సారా పాకెట్లు, ఆండ్రా టిఎస్ పరిధి లో 20 లీటర్లు సారా స్వాదీనం చేసుకొని, 240 సారా బాటిల్లు ద్వంసం చేశామని, పి.ఎస్ పరిధిలో ఎస్.కోట పి.ఎస్ పరిధిలో 20 క్వార్టరు బాటిల్లు, కొత్తవలస పి.ఎస్ పరిధిలో 17 క్వార్టరు బాటిల్లు, వల్లంపూడి పి.ఎస్ పరిధి లో 15 క్వార్టరు బాటిల్లు, గజపతినగరం పి.ఎస్ పరిధిలో 07 క్వార్టరు బాటిల్లు స్వాధీనం చేసుకొని, 08 మందిని అదుపులో నికి తీసుకొన్నామని, విజయనగరం 2వ పట్టణ పి.ఎస్ పరిధిలో రూ. 3,330/-లు విలువ చేసే ఖైనీ, గుట్కా నిల్వాలు స్వాధీనం చేసుకొని ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకొన్నామని,

జియ్యమ్మవలస పి.ఎస్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 2,900 కిలోల పిడిఎస్ బియ్యాన్ని స్వాదీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ ఈబి పత్యేకాధికారి కుమారి ఎన్. శ్రీదేవీ రావు తెలిపారు.

ఇసుకను, మద్యం, పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించినా, నాటు సారా తయారు చేసినా ఉపేక్షించేది లేదని, సమాచారాన్ని 6309898989కుఅందించాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ బి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీ రావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ ఈబి అధికారలు సంబంధిత పోలీసు స్టేషను అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### జివిఎంసి పాఠశాలలో నాడు - నేడు పథకం క్రింద

# చేపట్టిన పనులు పరిశీలించిన

### జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం : జి..వి.ఎం.సి. కి చెందిన 59 పాఠశాలల్లో ప్రతిష్టాత్మక నాడు - నేడు పథకం క్రింద 18 కోట్లతో పనులను ప్రభత్వం మంజూరు చేసింది. అందులో సుమారు 12 కోట్లు విలువైన పనులను పాఠశాల పేరెంట్స్ కమిటీల ద్వారా మంచినీటి సరఫరా, మరుగుదొడ్లు, విద్యుత్ శక్తి సరఫరా, కాంపౌండ్ వాల్స్ వంటివి చేపడుతున్నారు. రూ.64.00 లక్షలతో చేపట్టిన పనుల్లో పురోగతిని పరిశీలించే నిమిత్తం కమీషనర్ డా. జి. సృజన, అదనపు కమీషనర్, పర్యవేక్షణ ఇంజినీర్లతో కలిసి ఆర్.బి.ఎం. మునిసిపల్ స్కూల్, డాబా గార్డెన్స్,, మునిసిపల్ యు.పి స్కూల్, నక్కవాని పాలెం, కె.డి.పి.ఎం. స్కూల్, చిన్న వాల్తేర్ లను సందర్శించారు. పనులు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించి, అనుకున్న సమ యానికి పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

వివిధ పాఠశాల పనుల పరిశీలనా కార్యక్రమములో అదనపు కమీషనర్ తమీమ్ అన్సారీయా, పర్యవేక్షక ఇంజినీర్లు శివప్రసాద్ రాజు, శ్యాంసన్ రాజు ఇంజినీర్లు, డి.ఇ.ఓ. శ్రీనివాసరావు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## బ్లాక్ మార్కెటింగ్ విషయలో కఠినంగా ఉంటాం

న్యూఢిల్లీ: కరోనా మహమ్మారి రోజురోజుకు విజృంభిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రుల్లో రోగులకు సరైన సౌకర్యాలు కల్పించడం కష్టతరంగా మారుతోంది. సరిపడినన్ని బెడ్స్ లేక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దీనిని కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు అవకాశంగా మలుచుకుంటున్నాయి. బెడ్‌లు అందుబాటులో ఉన్నప్పటికి లేవంటూ బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడున్నాయి.

ఈ విషయం పై ఢిల్లీ అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం సీరియస్ అయ్యింది.

రాజధానిలో ఆసుపత్రులేవైన ఇలాంటి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడి, బెడ్‌ల అందుబాటు విషయంలో తప్పుడు సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడానికి ఢిల్లీ ప్రభుత్వం మంగళవారం ఒక మొబైల్ యాప్‌ను లాంచ్ చేసిందని వెల్లడించారు. దీనిలో ఎప్పటికప్పుడు ఆసుపత్రిలో ఉన్న బెడ్‌ల వివరాలను ఆసుపత్రులు నమోదు చేయాలని చెప్పారు. వాటి ఆధారంగా ప్రజలకు ఏ ఏ ఆసుపత్రుల్లో బెడ్‌లు ఖాళీగా ఉండి అందుబాటులో ఉన్నాయో తెలుస్తుందన్నారు.

# ఆంధ్రవిశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో 4వ స్థానం

### - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలచింది. నేచర్ ఇండెక్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 4వ స్థానంలో నిలచిందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర సిబ్బంది అందించిన సహకారంతో ఇది సాధ్యపడిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం, మార్గదర్శకం ఎంతో ఉపకరించాయన్నారు.

ఐఐటీ భువనేశ్వర్, ఐఐటి ముంబాయి మెదటి రెండు స్థానాలలో నిలచాయన్నారు.

సంత్ గడ్జి బాబా అమరావతి విశ్వవిద్యాలయం, ఐఐటిహెచ్ హైదరాబాద్‌లు సంయుక్తంగా మూడో స్థానలో నిలవడం జరిగిందన్నారు.

దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాల యాలలో మెదటి స్థానంలో నిలచే దిశగా ఏయూ పనిచేస్తోందన్నారు.

గడచిన ఏడాది కాలంలో ఎన్నో సంస్కరణలు చేపట్టడం సాధ్యపడిందన్నారు. విద్యార్థి కేంద్రంగా విద్యను అందించడం జరుగుతోందన్నారు. మత్స్యకారులకు పూర్తిస్థాయిలో నైపుణ్యాలను అందించి ఉపాధి కల్పించే కేంద్రం, పూర్తిస్థాయిలో సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీన్ ఏర్పాటు జరిగాయన్నారు.

విశ్వవిద్యాలయం అభివృద్ధికి సహ కారం అందించిన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ విజయ సాయి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవ హక్కుల పరిరక్షణలో భాగస్వాములు కావాలి

### మానవ హక్కుల మిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన హెచ్ఆర్ఎం సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ డా.పైడి వెంకటరమణమూర్తి






విశాఖసిటీ : భారత రాజ్యాంగం దేశంలో ప్రతి మనిషికి సంపూర్ణ హక్కులను కల్పించిందని, వాటి పరిరక్షణే ధ్యేయంగా జాతీయ మానవ హక్కుల కమిషన్ పనిచేస్తుందని, మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని హెచ్ఆర్ఎం సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ డా.పైడి వెంకటరమణమూర్తి పిలుపునిచ్చారు. విశాఖ వేదికగా స్టీల్‌సిటీ వడ్లపూడిలో హెచ్ఆర్ఎం రాష్ట్ర అధ్యక్షులు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయాన్ని డా.పైడి వెంకటరమణమూర్తి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం హెచ్ఆర్ఎం కమిటీని ఉద్దేశించి డా.పైడి వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పిస్తూ ఆపదలో ఉన్నవారికి చేదోడువాదోడుగా ఉంటూ హెచ్ఆర్ఎం సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు.

దేశవ్యాప్తంగా మానవ హక్కుల కమిషన్‌కు ప్రత్యేక గుర్తింపు వుందని, మానవ హక్కులు దుర్వినియోగపడకుండా అందరూ కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ఈ విషయమై ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా తనను సంప్రదించాలని డా.పైడి వెంకటరమ ణమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలోనే వాగ్దానాలు నిలబెట్టుకున్నాం

### వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయకర్త కెకె.రాజు



కంచరపాలెం : వాగ్దానాలు నిలబెడుతూ అన్ని వర్గాల వారికి అండగా వుంటూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక పార్టీ వైఎస్సార్. కాంగ్రెస్ పార్టీ అని వైసీపీ ఉత్తర నియోజక వర్గం సమన్వయ కర్త కెకె. రాజు పెర్కొన్నారు. ఈమేరకు ప్రగతి బారత్ పౌండేషన్ ఆధ్వర్యంలో 51 , 53 వ వార్డు పరిధి మాధవధార , పంజాబ్ హోటల్ కూడలి వద్ద వైసీపీ వార్డు కార్యాలయాల్లో శనివారం ఉదయం ఆటో కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసారు. పలువురు ఆటో డ్రైవర్లకు ఆయన చేతుల మీదుగా నిత్యవసర వస్తువులకు అందజేశారు. ఈసంధర్భంగా ఆయన మాట్లడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి స్కూల్ కి వెళ్లే పిల్లలు దగ్గర నుండి 60సంవత్సరాలు దాటిన వృద్ధులు వరకు కూడా అందరికి అన్ని రకాలుగా నరత్నాలు ద్వారా మంచి చక్కటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేసారు . అదేవిదంగా ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వార రెండవ విడత 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నేరుగా వారి బ్యాంక్ ఖాతా లో జమచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బాగంగా ముక్యమంత్రి వైఎస్.జగన్ చిత్ర పటానికి పాలాభి శేకం నిర్వహించారు. కార్యక్రమంలో 51 , 53 వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు రెయ్యి వెంకటరమణ , బర్కత్ అలీ, షేక్ .బాబ్జి , రామరావు , నబీ , మారే ఝాన్సీ తదితరులు పాల్గున్నారు.

**49వార్డు లో** .... ఎన్ జి. జి. ఓ.యస్ కొలనీ వైసీపీ వార్డు కార్యాలయాల్లో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం 49వార్డు ఆటో డ్రైవర్లకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు చేతుల మీదుగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో 49వార్డు అభ్యర్థి అల్లు శంకరరావు, రంది.పరదేసి నాయుడు, బి. ఎన్. రాజు, చిరికి వెంకటరావు, చంద్ర శేఖర్, విత్తనాల శివ,కె.స్.ఎన్. రాజు, బూత్ ఇంచార్జి, పార్టీ సీనియర్ నాయకులు,మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గున్నారు.





**25 వార్డులో** విశాఖ ఉత్తర నియోజకవర్గం 25వార్డు సీతమ్మపేట,రెళ్ళి వీదిలో ప్రగతి భారత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో 25వార్డులో 250మంది ఆటో డ్రైవర్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ లాక్ డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రగతి ఫౌండేషన్ అండగా ఉండటం చాలా అభినందనియమని గతంలో మన రాష్ట్రంలో ఎందరో ముఖ్యమంత్రులను చూశామని జగన్మోహన్ రెడ్డి గారి లాంటి ముఖ్యమంత్రి చూడలేదని దేశంలో ఏరాష్ట్ర ముఖ్యమంత్రి పాలించని విదంగా మంచి సుపరిపాలన అందిస్తున్నారని

2018 మే నెలలో పాదయాత్ర ఏలూరు సభలో ఆటో సోదరులకు సంవత్సరానికి 10వేలు మీ అందరి చెల్లిస్తానని చెప్పటం జరిగింది చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చి 2019 అక్టోబర్ లో మొదటి విడతగా 10వేలు చెల్లించి,రెండో విడతగా చెప్పినదానికంటే నాలుగు నెలలు ముందుగానే కరోనా లాంటి విపత్తుకర పరిస్థితుల్లో లాక్ డౌన్ వల్ల ఇబ్బంది పడటం వల్ల మీరు అడగకుండా ముందుగానే చెల్లించారని రాష్ట్ర అభివృద్ధి కోసంనిజాయితీగా అహర్నిశలు కష్టపడుతున్న మన జగన్మోహన్ రెడ్డి గారికి అండగా మీరు అందరూ నిలవాలని కోరారు

ఈ కార్యక్రమంలో 25వార్డు అభ్యర్థి సారిపల్లి గోవింద్,బోగవల్లి గోవింద్, బి.శ్రీను, నూకరాజు, పద్మా,బాలకృష్ణ రెడ్డి, ధనరాజ్, అప్పన్న,సధ్య, బి.రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు

## తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై : తమిళనాడులో మొత్తం కరోనా పాజిటివ్ కేసులు 30,152 నమోదయిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రైవేట్ ఆస్పత్రులలో కరోనా వైరస్ చికిత్సకు నిర్ణీత ధరలను నిర్ణయించింది. కరోనా లక్షణాలు లేని వారు, స్వల్ప లక్షణాలు ఉన్నవారిని ఏ1, ఏ2 కేటగిరీలుగా ప్రభుత్వం వర్గీకరించింది. ఏ1,ఏ2 కేటగిరి రోగుల చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రులు రూ.7500 ఫీజును వసూలు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. ఏ3, ఏ4 కేటగిరి జనరల్ వార్డు రోగుల నుంచి రూ.5000 ఫీజును వసూలు చేయడానికి ప్రభుత్వం అనుమతిచ్చింది. కాగా ఏ1, ఏ2, ఏ3, ఏ4 కేటగిరీలకు సంబంధించి ప్రైవేట్ ఆస్పత్రులలో ఐసీయూ విభాగానికి మాత్రం రూ.15000 వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కరోనా చికిత్సకు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువ ఫీజులు వసూలు చేస్తున్నారని బాధితుల ఫిర్యాదుతో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

తమిళనాడుని కరోనా పంజా విసురుతోంది. కాగా, శనివారం ఒక్క రోజే 1,458 కరోనా పాజిటివ్ కేసులు నమోదవ్వగా.. ఇంత వరకు 251మంది కరోనాతో చనిపోయారు.








Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com